RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్    సంచిక01    సంపుటి43    పేజీలు08    మంగళవారం 29 జులై 2025

# బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో ధర్నా

## - క్లారిటీ వచ్చాకే స్థానిక ఎన్నికలు



ప్రజా గొంతుక డెస్క్ బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్రం వైఖరిని నిరసిస్తూ ఢిల్లీలో భారీ ధర్నా చేయాలని నిర్ణయించారు. ఆగష్టు 5వ తేదీన మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. అక్కడ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులను కలుస్తారు. అదే సమయంలో బీసీ రిజర్వేషన్ల విషయంలో ఇండియా కూటమి మద్దతు కూడా కోరే అవకాశం ఉంది. మరోవైపు రిజర్వేషన్ల అంశం కొలిక్కి వచ్చిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపిన బీసీ బిల్లు ప్రస్తుతం కేంద్రం వద్ద పెండింగ్లో ఉన్నది. మరోవైపు రిజర్వేషన్ల ఖరారుపై హైకోర్టు ఇచ్చిన గడువు పూర్తయింది. వీటన్నింటి నేపథ్యంలో ఎలా ముందుకెళ్లాలనే దానిపై మంత్రివర్గం చర్చించినట్లు తెలిసింది. కాగా, బీసీ రిజర్వేషన్లపై కేంద్రం ఎటు తేల్చని సమక్షంలో ఢిల్లీలో దర్నా చేయడానికి కూడా సిద్ధమైనట్లు తెలుస్తోంది.



## హైకోర్టుకు నలుగురు కొత్త జడ్జీలు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ హైకోర్టుకు నలుగురు కొత్త న్యాయమూర్తులను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గౌస్ మీరా మొహియుద్దీన్, సుద్దాల చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గాడి ప్రవీణ్కుమార్ నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు కొలీజియం ఈ నెల 3న వీరి పేర్లను సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. ఈ సిఫార్సులకు ఆమోదం తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం సోమవారం గెజిట్ జారీ చేసింది. దీంతో వీరు అదనపు న్యాయమూర్తులుగా త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.



## ఆటో డ్రైవర్కు 10 వేలు

ప్రజా గొంతుక డెస్క్ మహిళల ఆర్టీసీ బస్సు ప్రయాణంకు ఆగష్టు 15న శ్రీకరం చుట్టబోతున్నాం అని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.త్వరలో ప్రతి ఆటో డ్రైవర్కు రూ.10 వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని తెలిపారు.



## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి 2 లక్షల రుణం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం' లబ్ధిదారులకు మరో శుభవార్త.. డ్వాక్రా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైతే రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.



## నిధులను విడుదల చేయండి

ప్రజా గొంతుక డెస్క్ పలు రోడ్ల విస్తరణ పనులకు సంబంధించి ప్రతిపాదనలు పెండింగ్లో ఉన్నాయని, వెంటనే సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఐఎఫ్) నిధులను విడుదల చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ..కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు.



## లోక్సభలో ఆపరేషన్ సిందూర్పై గందరగోళం

ప్రజా గొంతుక డెస్క్ లోక్సభలో ఆపరేషన్ సిందూర్పై చర్చించాలని విపక్షాలు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సోమవారం ఆపరేషన్ సింధూర్పై చర్చలు జరిగాయి. ఉదయ 11 గంటలకు సభ ప్రారంభం కాగా అధికార, విపక్షాల మధ్య గందరగోళం నెలకొంది.దీంతో వరుసగా సభ మూడుసార్లు వాయిదా పడుతూ వచ్చింది. చివరికి మధ్యహ్నం 2 గంటలకు తిరిగి ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ మాట్లాడారు. " ఆపరేషన్ సిందూర్లో వంద మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాం. మే 7న రాత్రి పీవోకే, పాక్లోని ఉగ్ర స్థావరాలపై భారత బలగాలు దాడులు జరిపింది. 7 ఉగ్ర శిబిరాలను సైన్యం ధ్వంసం చేసింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం
29జులై 2025



# పోతారం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక.

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో,శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 28:మెదక్ జిల్లా.మనోహరాబాద్ మండలం,పోతారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట మహేందర్ ఆధ్వర్యంలో పోతారం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఏ.శ్రీకాంత్ ఉపాధ్యక్షులుగా ఆర్. శ్రీకాంత్ జనరల్ సెక్రటరీగా మన్నే నాగరాజు, కోశాధికారిగా ప్రశాంత్ సభ్యులుగా నాగరాజు యాదవ్, వెంకటేష్, రాకేష్ గౌడ్, పవన్ యాదవ్, పవన్ కళ్యాణ్ యాదవ్, ఆంజనేయులు, సాయికిరణ్, హరి, ఆదర్శ గౌడ్, నాగరాజు గౌడ్ లను ఎన్నుకోవడం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యువకులు కలిసికట్టుగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా యూత్ కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్టా మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన కోరడం జరిగింది.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.

ఆవుల రాజిరెడ్డి గారి సహకారంతో అందజేసిన వెంకట్ రామ్ రెడ్డి. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 28:మెదక్ జిల్లా.నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక సహకారంతో శివంపేట్ మండలంలోని శభాష్‌పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.గుండె నాగమ్మ కి 60,000మరికంటి మల్లమ్మ కి 47,500 ఈ చెక్కులను శివంపేట మండల ఫ్యాక్స్ చైర్మన్ శ్రీ చింతల వెంకట్రామిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు.అలాగే, ఇదే గ్రామానికి చెందిన షేక్ జాన్ మియా గారి భార్య ఇటీవల మరణించిన సందర్భంలో, వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు చింతల వెంకట్రామిరెడ్డి తన సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింలు , నాయకులు యాదగిరి, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ కార్డు ఇవ్వని గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల అండగా నిలిచేది కాంగ్రెస్ బెల్లంపెల్లి ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా సోమవారం తాండూర్ మండలం కిష్టంపేట రైతు వేదికలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలోని 475 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను తాసిల్దార్ యు జోష్న తొ కలిసి పంపిణీ చేసినారు అనంతరం ఎమ్మెల్యే వినోద్ వెంకట్ స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు లబ్ధి పొందాలన్నా రేషన్ కార్డు ప్రామాణికం అని కానీ గత 10 ఏళ్లలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేయకుండా. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెట్టిందని కానీ ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన మాట మేరకు రేషన్ కార్డు ఇవ్వడమే గాక రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఈసా డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహేందర్ రావు మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ ఐ ఎన్ టి యు సి నాయకులు పేరం శ్రీనివాస్ లబ్ధిదారులు, సంబంధిత అధికారులు,, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ అన్నారు.దుగ్గొండి మండలం గుడ్డేలుగులపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు గుండెకారి సునీల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టగా దర్వాజా అధిరోహణ వారి కుటుంబ సభ్యులతో కలిసి చేపట్టగా,ఈ కార్యక్రమానికి దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ గుడ్డెలుగులపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీతో కలిసి హాజరై దర్వాజా అధిరోహణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అన్ని గ్రామాలలో మొదలయ్యాయని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాలో మొదటి విడత డబ్బులు జమ కావడం జరుగుతుందని,ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలోక్లస్టర్ ఇంచార్జ్ మట్ట రాజు, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి జంగిలి రవి,గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి నగేష్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తొర్రురు రవి,బొబ్బరోణిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు చెన్నారపు రాజు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినమాజీఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్ జులై 28 ( ప్రజా గొంతుక )**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన జి.నర్సయ్య, జరిపేటి బ్రమేశ్వర్, వీర్ల సువర్ణ,జాలిం పవన్,యండి బషీరుద్దీన్,నక్క సురేష్ బాబు,కరల కాంత, నగల నాగమణి, జయలక్ష్మి, సంపంగి బాలమణి, టేకులపల్లి అశోక్ గౌడ్ లు గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి సోమవారం తన నివాసం వద్ద 5 లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు.అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు.ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్దిదారుని చిరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిలుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# “లిటిల్ స్టార్” చిల్డ్రన్స్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ జులై 28 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ పైప్ లైన్ రోడ్ కోణార్క్ హాస్పిటల్ సమీపంలో డాక్టర్ జే.వికాస్ రెడ్డి, డాక్టర్ శివానిల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన లిటిల్ స్టార్ చిల్డ్రన్ క్లినిక్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన హాస్పిటల్ ఏర్పాటు ఎంతో అవసరమని ఈ ప్రాంతంలో పిల్లలకు ప్రత్యేక ఆసుపత్రి ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నాగేష్, ఎల్లాగౌడ్, పులి మహేష్, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# మల్దకల్ లో ఆపరేషన్ ముస్కాన్ బృందం ఆకస్మిక పర్యటన

ప్రజా గొంతుక ప్రతినిధి/జూలై 28(మల్దకల్) మల్దకల్ మండల కేంద్రము లో నేడు ఆపరేషన్ ముస్కాన్ బృందం ఆకస్మిక పర్యటన చేసి బడికి రాని బడి బయట పిల్లలను తల్లిదండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వినోద్ కుమార్, అంజనేయులు ,వైష్ణవి ,కార్తీక్ ,రేణుక ,తిమ్మప్పల ఇండ్లను సందర్శించి వారి తల్లిదండ్రులకు విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూడాలని సూచించడమైనది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి సురేష్ ,ఆపరేషన్ ముస్కాన్ బృందం సభ్యులు ఎస్ఐ కేశవరావు , లేబర్ ఆఫీసర్ వేణుగోపాల్ ,చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ టి రవి, కానిస్టేబుల్ రాజు ,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ సరాగిణి, పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి ,జాకీర్ హుస్సేన్, నాగేశ్వరరావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.





# కర్క నాగరాజును అభినందించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్

కూకట్ పల్లి జులై 28 ( ప్రజా గొంతుక ) ఇటీవల అనెలిప్ గ్రూప్ నుండి సోషల్ సర్వీస్ కేటగిరీ లో కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట్ కు చెందిన కర్క నాగరాజు బ్రాండ్ ఆఫ్ ఇండియా 2025 అవార్డు అందుకున్న సందర్భంగా వారు సోమవారం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ ను మర్యాద పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో కలిసారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ.... కార్మిక నాయకులు, పిజెఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్క నాగరాజు కు బ్రాండ్ ఆఫ్ ఇండియా అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తను చేసిన సామాజిక సేవలను గుర్తించి నా నియోజకవర్గం లో ఉంటున్న వ్యక్తి కి అవార్డు రావడం ఎంతో అభినందనీయం అని వారు తెలిపారు. పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా అనేక సేవ కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.తను చేసిన సేవలకు తగిన గుర్తింపు అవార్డు రూపంలో వచ్చిందని ముందు ముందు అనేక అవార్డులు తెచ్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, మునిసిపల్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## మంగళ వారం తెరుచుకోనున్న నాగార్జునసాగర్జలాశయం గేట్లు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై:28 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నాగార్జున సాగర్ జలాషయానికి శ్రీశైలం జలాశయం నుండి భారీగా వరదల కారణంగా మంగళవారం గేట్లు తెరవనున్నారు జలాశయం వద్ద మంగళవారం రోజున పర్యాటకుల సందడి మొదలు కానుంది




## లిటిల్ స్టార్ చిల్డ్రన్స్ క్లినిక్ ప్రారంభంలో భరత్ సింహారెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 28 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి శ్రీరామ్ నగర్ లో డా.జె.వికాస్ రెడ్డి డా.శివాని లు నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ స్టార్ చిల్డ్రన్స్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి క్లినిక్ ని ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో యు.ఎన్.ఆర్.సురేష్ గౌడ్,నందు గౌడ్,శ్రావణ్ గౌడ్,ఎశ్వంత్,సైదులు,ఈశ్వర్,శ్యామ్,శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



## పులిమడుగు హైవే పై మతిస్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ రామకృష్ణాపూర్ సోమవారం పులిమడుగు నేషనల్ హైవే-అండర్ బ్రిడ్జి క్రింద గుర్తుతెలియని వ్యక్తి చనిపోయాడని స్థానికులు రామకృష్ణాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడకి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారుమరణించిన వ్యక్తి వయసు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల మధ్యలో ఉంటుందని నలుపు రంగు స్వెటర్,గోధుమ కలర్ టీ షర్ట్, లోపల ఎరుపు రంగు టీ షర్ట్, గోధుమ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడు మృతదేహం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో భద్రపరిచినట్లు మృతుని వివరాలు ఎవరికి అన్న తెలిసి ఉంటే సంబంధించిన వాళ్ళు ఎవరైనా ఉంటే ఎస్సై రామకృష్ణాపూర్ 8712656572 ఏఎస్ఐ 9441278634 సంప్రదించగలరని ఏఎస్ఐ వెంకన్న పేర్కొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల అనర్హులను తొలగించండి



కలెక్టరేట్లో ఫిర్యాదు చేసిన ఖమ్మంపాడు దెందుకూరు గ్రామస్తులు ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలంలోని గ్రామాలలో అర్హులను మినహాయించి అనర్హులకు ఇల్లు కేటాయించడంపై ఆగ్రహించిన గ్రామస్తులు అనర్హులకు ఇచ్చిన ఇళ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంపాడు దెందుకూరు గ్రామస్తులు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గుడ్డిగా వ్యవహరిస్తుందని. లబ్ధిదారులను విస్మరించి ధనవంతులకు పక్కా ఇల్లు ఉన్నవారికి నిబంధనలకు విరుద్ధంగా ఇల్లు కేటాయించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పరిపాలనలో అధికారులు నామమాత్రంగా తయారయ్యారని అన్నారు. అధికారులు పారదర్శకంగా పనిచేసే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. మా ప్రభుత్వం గుడ్డిగా అనర్హులను ఎంపిక చేస్తుంది. ప్రజల మాత్రం అనర్హులను గుర్తించి ఫిర్యాదు చేయాలని తెలియజేయడం సిగ్గుచేటని అన్నారు. అన్ని వైపులా విచారణ జరిపి ఇల్లు మంజూరు చేయాల్సిన ప్రభుత్వం. ఇందిరమ్మ కమిటీల పేరుతో అవినీతికి పాల్పడుతున్న నాయకుల చేతిలో ఎంపికలో పెట్టి ఏమీ తెలియనట్టు అనర్హులుంటే తెలియజేయుండని మాట్లాడడం ఏంటది ప్రశ్నిస్తున్నారు. ఇందిరమ్మ కమిటీల ఎంపిక వల్ల అర్హులకు మొండి చేయి మిగిలిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపాడు గ్రామ సిపిఎం నాయకులు బాజినేని వెంకట నరసయ్య అంగడాల అమరయ్య పడిత్యాలాలు వైకుంటపు వెంకటేశ్వరరావు ఎలిజాల గోపి తేజవత్ వజ్రమ్మ దొండపాటి గోపి మరియు ఇతరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
MANA SAKSHI GONTHUKA TELUGU PAPER
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు ,మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell:9948686969 ,96763 33440

## ప్రగతిశీ యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షుడుగా తేలే రాకేష్



ప్రజా ꬷ=ంతుక న్యూస్ /మధిర ప్ర%తి“ధి ఇ%రుగు పుల్లారావుప్రగతిశీ యువజన సంఘం పి వై ఎల్ తెంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గా ఖమ్మం జిల్లాక%” చెంది%న తేలే రాకేష్ హైదగా ఎ%“న్నికై%నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. తేలే రాకేష్ ఖమ్మం నగరంలో ప్రగతిశీ యువజన సంఘం -ద్యమ ప్రస్థానాన్న 2014లో ప్రారంభించి అంచెంచెుగా ఎదుగుతూ 2016లో నగర కోశాధికారిగా డివిజన్ కమిటీ సభ్యుడిగా ఎ%“చే%స్తూ -దగా 2022లో ఆర్మూర్ లో జరిగిన జనరల్ క%ౌ“స్లల్లో %రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, 2023 అక్టోబర్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర -పాధ్యక్షుడిగా ఎ%“ చే%సి, ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షుడుగా ఎ%“న్నిక కా%వడం జరిగింది. రాష్ట్ర -పాధ్యక్షుడుగా జిక%”్క %భరత్ రాష్ట్ర నాయక%”%ుగా ప్రేమ్ సింగ్ ు ఎ%“న్నిక%య్యారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువత ఎదగుక%” %-ద్యోగ అవకాశాు కల్పించడంలో విఫమయ్యాయి అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నాుగు కోట్ల -ద్యోగాు అందించి% “%రుద్యోగం లేక%”ం%డా చేస్తామ%“ ప్రకట%న కేవం నోటి మాటక%” ప్రకట%నకే పరిమితమైంది తప్ప ఆచరణలో లేదగ సమస్య పరిష్కాం%ా“కి ప్ర%భుత్వాు కృషి చేయ%ా“ లే“ పక్షంలో ప్రగ%శీ యువజన సంఘ%ం “%రుద్యోగ సమస్య పరిష్కాం%ా“కై %పోరాటాు విస్తృతం చేస్తామన్నారు. యువతక%” %-ద్యోగ అవకాశాు కల్పించక%”ం%డా యువతను డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాక%” %అవాటు చేసి వారి పట్ల% “%ర్లక్ష్య వైఖరి అవంబిస్తున్నారన్నారు. తక్షణమే మత్తు పదగా వ్యవహరించాన్నారు. దగా ఐక్య పోరాటా రూపక్పన చేస్తామన్నారు.

పి వై ఎల్ తెంగాణ రాష్ట్ర కమిటీ.
96033 30499

## ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులుగా ::తేలే రాకేష్



ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా ఖమ్మం జిల్లాకు చెందిన తేలే రాకేష్ హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. తేలే రాకేష్ ఖమ్మం నగరంలో ప్రగతిశీల యువజన సంఘం ఉద్యమ ప్రస్థానాన్ని 2014లో ప్రారంభించి అంచెలంచెలుగా ఎదుగుతూ 2016లో నగర కోశాధికారిగా, డివిజన్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తూ, ఉద్యమ అవసరాల రీత్యా కామేపల్లి ప్రాంతానికి వెళ్లడం జరిగింది. తర్వాత 2021 లో జిల్లా కార్యదర్శిగా, 2022లో ఆర్మూర్ లో జరిగిన జనరల్ కౌన్సిల్లో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, 2023 అక్టోబర్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేసి, ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జిక్కుల భరత్ రాష్ట్ర నాయకులుగా ప్రేమ్ సింగ్ లు ఎన్నికయ్యారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యువత ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారం కోసం యువతను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమయ్యాయి అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోట్ల ఉద్యోగాలు అందించి నిరుద్యోగం లేకుండా చేస్తామని ప్రకటన కేవలం నోటి మాటలకు ప్రకటనలకే పరిమితమైంది తప్ప ఆచరణలో లేదని తెలిపారు. తక్షణమే నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు కృషి చేయాలని లేని పక్షంలో ప్రగశీల యువజన సంఘం నిరుద్యోగ సమస్య పరిష్కారానికై పోరాటాలు విస్తృతం చేస్తామన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా యువతను డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలకు అలవాటు చేసి వారి పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారన్నారు. తక్షణమే మత్తు పదార్థాల అరికట్టి మత్తు పదార్థాలు పంపిణీ చేసే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. దేశంలో యువత ప్రశ్నించే తత్వాన్ని పెంచడం కోసం పాలకవర్గాలు అనుసరిస్తున్న యువత వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాల రూపకల్పన చేస్తామన్నారు.




## ఉపముఖ్యమంత్రివర్యులు భట్టి ని కలిసిన ఎమ్మెల్యే దొంతి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయంలో ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క ని వారి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డినర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆదిరెడ్డి,దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,దుగ్గొండి మండల పార్టీ ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ కలిశారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం
29జులై 2025

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పై పసలేని ఆరోపణలు చేస్తే దివాకర్ రావు నిన్ను హైదరాబాదుకు తరిమికొడతాం



మీడియా సమావేశంలో మంచిరాల్ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించినారు ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చీట్ల సత్యనారాయణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూదరి తిరుపతి మాట్లాడుతూ. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు పై అసత్య ఆరోపణలు చేస్తూ పత్రికల్లో మీడియాలో ప్రతిరోజు కనపడాలనే ఆత్రుతతో అబద్దాలను వల్ల వేసి ప్రజల మీద రుద్దే ప్రయత్నం చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది మంచిర్యాల ప్రజలు గత 30 ఏళుల్లగా చూడలేని అభివృద్ధిని శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు సంవత్సరంనర లోపలనే చేసి చూపెట్టారు. దీన్ని ఓర్వలేని దివాకర్ రావు అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. 20 ఏళ్ల దివాకర్ రావు పాలనలో మంచిర్యాల 50 సంవత్సరాలు వెనక్కి పోవడాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు. అభివృద్ధి ఓరవలేని దివాకర్ రావు ఇప్పుడు ఒక కొత్త నాటకానికి తెర లేపి అధికారుల మీద నిందలు వేస్తూ వారికి ఫోన్లు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ అభివృద్ధి అడ్డుకోవాలని చూస్తున్నాడన్నారు.అధికారులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఉంటారని తాటాకు చప్పులకు భయపడే అధికారులు ఎవరూ లేరన్నారు. పని చేసే అధికారుల వెంట్రుక కూడా నువ్వు తాకలేవన్నారు.మీ గత పాలనలో అధికారులు మంచిర్యాలకు రావాలంటే ముడుపులు చెల్లించినదే పోస్టింగులు వచ్చేవి కావు, అందుకే అధికారులు ఇక్కడికి వచ్చిన కూడా కనీసం నీ ఫోనుకు కూడా విలువిచ్చి పనిచేసేవారు కాదు. పైగా ఇక్కడ పనిచేసిన మహిళ కమిషనర్ ఒకరు నువ్వు చేసే అవినీతి భరించలేక కన్నీళ్లు పెట్టుకుంటూ వెళ్లిన సందర్భం ఇక్కడే ప్రజలందరికీ తెలుసు అన్నారు.కానీ ఇప్పుడు వచ్చే అధికారులు చేస్తున్నటువంటి అభివృద్ధిలో పాలుపంచుకుంటూ మంచిర్యాల దినదిన అభివృద్ధి చెందడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అటువంటి అధికారులను బెదిరించి, భయపట్టించి అభివృద్ధిని పక్కదోవ పట్టించాలనే ఒక దుర్బుద్ధితో ఇలాంటి అసత్య ఆరోపణ చేస్తున్నావు దీన్ని మానుకోవాలని చెప్పేసి మీకు హితవు పలుకుతున్నామన్నారు. ప్రేమ్ సాగర్ రావు గారి దూర దృష్టితో ఎంతో అభివృద్ధి చెందుతుంది అన్నారు దానిలో భాగంగా.మంచిర్యాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఇండస్ట్రియల్ పార్క్, రాళ్ల వాగు కరకట్ట, మార్కెట్ రోడ్ లో సుందరీకరణ, మహా ప్రస్థానం పేరిట స్మశాన వాటిక, మహిళా శక్తి భవన్ ఐటిఐ స్కిల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, రోడ్ల వెడల్పు కార్యక్రమం దండేపల్లి లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, లక్షట్ పేటలో ప్రభుత్వ పాఠశాల, కళాశాల మొన్నటికి మొన్న ప్రారంభించుకున్న ప్రభుత్వ ఆసుపత్రి ఈ అభివృద్ధి నీ కళ్ళకు కనపడట్లేవ అని ప్రశ్నించారు.నువ్వు నీ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని పగటి కలలు కంటూ ఉండడమే తప్ప ఏమి చేసేది ఉండదని ఎద్దేవా చేశారు. ప్రజా ప్రభుత్వాన్ని ఇంకా పది సంవత్సరాల వరకు ఈ ప్రజలే కాపాడుకుంటారన్నారుఇదేవిధంగా పసలేని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలు సహించడానికి సిద్ధంగా లేరన్నారు. మంచిర్యాలలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మీద తిరుగుబాటు మొదలై హైదరాబాద్ వరకు తరిమికొడతామని హెచ్చరిస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, మాజీ చైర్పర్సన్ వసుంధర, కౌన్సిలర్లు ప్రభాకర్ మజీద్, సదానందం, నగేష్, సత్తమ్మ మరియు మహిళా నాయకులు పెంట రజిత, గజ్జల హేమలత, ఆర్కల హేమలత మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై పోలీస్ శాఖ మధిర వారి అవగాహన కార్యక్రమం.



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు పీఎం ఎస్ ఎహెఆర్ ఐ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి నందు మధిర పోలీస్ శాఖ వారి సౌజన్యంతో సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ తోట నరసింహారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బి అశోక్, ఆర్ ప్రకాష్ రావు,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని, సమాజంలో రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ మోసాలపై విద్యార్థులంతా అప్రమత్తంగా ఉంటూ తల్లిదండ్రులను ప్రజానీకాన్ని కూడా చైతన్యం చేయాల్సి ఉంటుందని, మంచి పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులు వ్యసనాలకు బానిస కావద్దని బాధ్యతాయుతమైన ప్రవర్తనతో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలపై అవగాహన కలిగి ఉండి అవసరమైన సందర్భంలో పోలీసు వారి సహకారాన్ని తీసుకోవాల్సిందిగా విద్యార్థులకు తెలియజేస్తూ ప్రస్తుతం జరుగుతున్న అనేక సైబర్ మోసాలను సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐపిసి చైర్మన్ నాగలక్ష్మి ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన..

ప్రజా గొంతుక//హత్నూర జులై28// హత్నూర మండలం నస్తీ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని నిర్వాహకులు మహబూబ్ తెలిపారు. సోమవారం నస్తీపూర్ గ్రామంలో సూరారం మల్లా రెడ్డి హాస్పిటల్ సౌజన్యం తో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబి రాన్ని ఉద్దేశించి నిర్వాహకులు మహబూబ్ మాట్లాడుతూ ఈ రోజు నిర్వహించిన వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. ఇప్పటివరకు వైద్య శిబిరంలో 62మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 33మంది ఆయుష్ మాన్ భారత్ కార్డులను ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు.శిబిరానికి వచ్చిన పిల్లలకు,పెద్దలకు వారికి కావాల్సిన టాబ్లెట్స్, సిరప్ ఉచితంగా పంపిణీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లా రెడ్డి హాస్పిటల్ సిబ్బంది,హెల్త్ క్యాంపు ఆర్గనైజర్ మహబూబ్,కార్య దర్శి యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు,గ్రామ సంఘం అధ్యక్షురాలు స్వప్న,గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.



# అధ్వానంగా చర్ల మండల కేంద్ర రహదారులు.నూప రమేష్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బీజేపీ మండల అధ్యక్షుడు స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళే కార్యక్రమం లో భాగంగా గుంపెన గూడెం గ్రామం సందర్శించి గ్రామస్తుల తో కలిసి రాస్తా రోకో కార్య క్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నూప రమేష్ ప్రసంగిస్తూ మండలం లోని ప్రధాన రహదారులు వర్షాలకు కొట్టుకొని పోయి మృత్యు కవాటాలుగా మారాయి.రోడ్ల పై గుంతలు పడి వర్షపు నీరు చేరి ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని ఈ రోడ్ల పై ప్రయాణం చేయాల్సి వస్తోంది.నిత్యం ద్విచక్ర వాహన చోదకులు.మాజిక్లు.ఆటోలు. బస్సులతో పాటు ఇసుక లారీలు ఈ రహదారి పై ప్రయాణిస్తూ ఉంటాయి.ఇంత ప్రాధన్యత ఉన్న రహదారి పై అధికారులు నిర్లక్ష్యం చేయడం మంచిది కాదని ఆయన అన్నారు.ఇకనైనా అధికారులు మేల్కొని గ్రామం లో వెంటనే రోడ్డు ను మరమ్మత్తు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్య వర్గ సభ్యులు గునూరి రమణ.జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా ఫహీ%శీ%.ప్రధాన కార్యదర్శి ఇర్ప సుబ్బారావు. ముత్తారపు శ్రీనివాసచారి చింతూరి.విశ్వనాథం.వెంబడి హరినాథ్. కుప్పా మాధవరావు.గ్రామస్తులు పాల్గొన్నారు.

# మర్రిగూడ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వీసం సురేందర్.




(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వీసం సురేందర్ నియమితులయ్యారు. సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సురేందర్ కు నియమాక పత్రాన్ని అందించారు. తన నియమాణికానికి సహకరించిన నాగరి ప్రీతం బోడ స్వామికి ధన్యవాదాలు తెలిపారు. మాజీ మర్రిగూడ మండల మాజీ కాంగ్రెస్ జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి , పాల్వాయి అనిల్ రెడ్డి, బండి హనుమంత్, మేకల జగన్మోహన్ రెడ్డి , జగల్ రెడ్డిపలువురు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు రూ. 1.25 కోట్ల!




ప్రజా గొంతుక న్యూస్ జులై 28/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తన ఉద్యోగుల సంక్షేమానికి మరో ముందడుగు వేసింది. సంస్థ ఉద్యోగులు పంజాబ్ నేషనల్ బ్యాంక్ లో తమ జీతం ఖాతాలను కలిగి ఉన్నట్లయితే, వారికి రూ. 1.25 కోట్ల ప్రమాద బీమా వర్తిస్తుందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు వెల్లడించారు.సింగరేణి సంస్థ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐ.ఆర్.ఎస్) ఆధ్వర్యంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్తో ఈ మేరకు ఒప్పందం కుదిరింది. గతంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి బ్యాంక్లతో కూడా సింగరేణి యాజమాన్యం ఇలాంటి ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాల ప్రకారం, ఆయా బ్యాంకుల్లో జీతం ఖాతాలు ఉన్న ఉద్యోగులకు రూ. 1 కోటి నుండి రూ. 1.25 కోట్ల వరకు ప్రమాద బీమా కవరేజ్ లభిస్తోంది.తాజా ఒప్పందం ద్వారా పంజాబ్ నేషనల్ బ్యాంక్ కూడా ఈ జాబితాలో చేరింది. దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి ఉద్యోగి మరణిస్తే, వారి కుటుంబ సభ్యులకు ఈ ప్రమాద బీమా కవరేజ్ కింద రూ. 1 కోటి నుండి రూ. 1.25 కోట్ల వరకు బ్యాంకు నుండి ఆర్థిక సహాయం అందుతుంది.కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, ఉద్యోగులంతా తమ అనుకూలతను బట్టి పైన పేర్కొన్న బ్యాంకులలో, ముఖ్యంగా నూతనంగా ఒప్పందం జరిగిన పంజాబ్ నేషనల్ బ్యాంక్లో తమ జీతం ఖాతాలను కలిగి ఉండటం ద్వారా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల శ్రేయస్సు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.ఈ చర్య సింగరేణి ఉద్యోగులకు, వారి కుటుంబాలకు ఆర్థిక భద్రతను మరింత బలోపేతం చేస్తుందని ఆశిద్దాం.ఖ





# అక్రమంగా పెట్టిన పంపుసెట్లుతొలగించండి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం తొండల గోపవరం గ్రామపంచాయతీ తొర్లపాడు గ్రామంలో అక్రమంగా ప్రభుత్వ వాటర్ ట్యాంకు ఉన్న సంపుకు కరెంటు మోటార్ బిగించి నీటిని వాడుతున్న టిఆర్ఎస్ నాయకుడు శిరం శ్రీనివాసరావు గత కొన్ని రోజుల నుండి అక్రమంగా అలా ఉపయోగించవద్దు అని పంచాయతీ సిబ్బంది సెక్రటరీ చెప్పినప్పటికీ కూడా వారి మాటను పెడచెవిని పెట్టి జనం ఎవరు లేని సమయంలో అక్రమంగా నీటిని వాడుకుంటూ ప్రజలపై తిరగబడుతున్నాడు ఇటువంటి వ్యక్తి మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తొర్లపాడు ప్రజలు కోరుకుంటున్నారు.



# మండల విద్య వనరుల అభివృద్ధికై రౌండు టేబుల్ సమావేశం

పిఎన్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గణపురం రాఘవేందర్ గౌడ్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో నేడు విజయ్ చంద్ర ఫంక్షన్ హాల్ లో 11 గంటలకు మండల విద్యా వనరుల అభివృద్ధికై అఖిలపక్షం మరియు యువజన సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని పిఎన్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గణపురం రాఘవేందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో విద్యావ్యవస్థ కుంటుపడ కుండా ఉండడానికి,విద్యా వనరులను మరింత అభివృద్ధి పరిచడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు.కాబట్టి ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ముఖ్య నాయకులు,తదితరులు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి-ఎస్ఎఫ్ఐ డిమాండ్

తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు-శనిగరపు రజినీకాంత్. ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల సోమవారం ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శనిగార రజినికాంత్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనీ ప్రభుత్వ విద్యరంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ,ఎస్టి,బిసి మైనార్టీ గురుకులాలకు అలాగే ఎస్ ఎం హెచ్ కాలేజీ హాస్టల్స్ కి సొంత భవనలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో ఉంటూ చదువుకుంటున్నారు.పేద మధ్య తరగతి కుటుంబ విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో సర్టిఫికెట్ తీసుకుందామంటే ప్రైవేటు కాలేజీ యజమాన్యాలు కూడా విద్యార్థులను ఇబ్బంది




పెట్టడం జరుగుతుంది.ప్రభుత్వం నుంచి వచ్చే బకాయిలు రాకపోవడంతో విద్యార్థుల దగ్గర సొంత డబ్బులు వసూలు చేస్తున్నారు, మరియు కొంత మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేసి కూలు పనులు చేసుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు టాయిలెట్స్,మరుగుదొడ్లు,తరగతి గదులలో ఫ్యాన్స్, లైట్స్,త్రాగునీరు వంట సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా కొన్ని పాఠశాలలో సరిపడా గదులు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సం౹౹ఎరం కాలం గడుస్తున్నప్పటికి కూడా రాష్ట్రంలో విద్యరంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వ విద్య రంగాన్ని భ్రష్టు పట్టిస్తుంది.రాష్ట్రంలో ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ జిల్లాలోని ఉన్నత విద్యాశాఖ అధికారులు కొమ్ము కాస్తున్నారు.ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలి భారత విద్యార్థి ఫెడరేషన్-(ఎస్ఎఫ్ఐ),మంచిర్యాల జిల్లా కమిటీ కోరుతుంది.ఒకవేళ విద్యా వ్యవస్థను ఇదేవిధముగా దిగజారుస్తూ,విద్యార్థులకు న్యాయం జరగకపోతే రాబేయే రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు,ఉద్యమాలతో గట్టి గుణపాఠం చెప్తాము అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరితున్నాము. అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్ష-కార్యదర్శులు దాగం శ్రీకాంత్,ఈదునూరి అభినవ్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ రత్నవేణి, జిల్లా సహాయ-కార్యదర్శి నిఖిల్,నస్పూర్ మండల నాయకులు ప్రతీక్,సాయి కృష్ణ, రాంచరణ్, అమోగ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల మన్నలను పొందాలి

మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జి, జగదీశ్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (జులై 27)సూర్యాపేట:మహిళలు వ్యాపార రంగంలో రాణిస్తూ వినియోగదారుల మన్ననలను పొందాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జి,జగదీశ్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రం తాళ్ల గడ్డ కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ ఎదురుగా లక్ష్మీనరసింహ పెయింటింగ్ దుకాణం ను ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారుల మన్నలను పొందినప్పుడే సంస్థలు అభివృద్ధి బాటలో నడుస్తాయని పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులు కనుకు రేణుక మాట్లాడుతూ తమ వద్ద అన్ని రకాల పెయింటింగ్స్ లభిస్తాయని, ప్రతి ఎమ్మార్పీ కొనుగోలుపై 20 శాతం డిస్కౌంట్ ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ జడ్పీటిసి జీడి భిక్షం, బిఆర్ ఎస్ జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, బిఆర్ ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బుర బాల సైదులు గౌడ్, కక్కిరేణి నాగయ్య, కోటేష్, రాజు, రాంబాబు, అనిల్, సతీష్, రాజు, నాని, మహేష్, మహేందర్, గోపి, పిల్లలమర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.



# కేశంపేటకు విద్యుత్ వెలుగులు

రూ.25 లక్షల నిధులతో మరమ్మతులుకు శ్రీకారం %-% ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు గ్రామస్తుల ధన్యవాదాలు షాద్ నగర్, జూలై 28 (ప్రజా గొంతుక):కేశంపేట మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలో నిరంతర అంతరాయాలు పలు సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు రూ.25 లక్షల నిధులతో విద్యుత్ మరమ్మతు పనులకు శంకుస్థాపన జరిగింది.గ్రామంలో 50 ఏళ్ల క్రితమే వేసిన పాత విద్యుత్ లైన్లు తరచూ భద్రతాపరమైన సమస్యలకు దారి తీయడంతో మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి ఈ విషయాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, శిథిలమైన విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడం, పాడైన వైర్లను మార్చడం, అలాగే గ్రామ విస్తరణ ప్రాంతాలకు విద్యుత్ లైన్ల ఏర్పాటు కోసం అవసరమైన నిధులు మంజూరు చేయించారు.ఎన్నేళ్లుగా సాగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినందుకు గ్రామస్థులు ఎమ్మెల్యేకు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూడ వీరేశం, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో, విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు 8000 కోట్లు విడుదల చేయాలని మహాధర్నా

భువనగిరిలో 5000మంది పైగా విద్యార్థులతో మహార్యాలీ రాస్తారోకో భువనగిరిలో దద్దరిల్లిన విద్యార్థుల ధర్నా గవ్వల భరత్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్! చౌటుప్పల్ వేల మంది విద్యార్థులతో మహా ధర్నా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్. కృష్ణయ్య మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ బాబు ఆదేశం అనుసారం తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ స్కాలర్షిప్ లు ఫీజు బకాయిలు.. హాస్టల్ సొంతభవనాలు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని గవ్వల భరత్ డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేలాదిమంది విద్యార్థులు భువనగిరి బాయ్స్ ప్రభుత్వ కాలేజ్ నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ, రాస్తారోకో, పోలీసులు ఆపడంతో ధర్నా 8000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు ఎనిమిది వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు



పెంచాలి విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది గ్రూప్1,2,3, పోస్టుల టీస్ నుండి టీజీ కి పేర్లు మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్కైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ, సామాజికవేత బట్టు రామచంద్రయ్య బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, అరుణ్ నాయక్, నల్ల గుణవర్ధన్, చిల్లర రాకేష్, సందీప్, నగేష్ యాదవ్, గిరిధర్, లోకేష్, తరుణ్ తేజ్, శిరీష మనీ తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలి

కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రభుత్వ ఉన్నతాధికారులు.విద్యార్థులకు నాణ్యమైన విద్యా,భోజనం అందించాలి.పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి.మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్,ఎంపీడీఓ రామకృష్ణ నాయక్, డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలను కుల్కచర్ల మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్,ఎంపీడీఓ రామకృష్ణ నాయక్, డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా డైనింగ్ హాలు,వంటగదిని పరిశీలించి,అన్నం, పప్పు,పెరుగు వంటకాలను ప్రత్యేకంగా పరిశీలించి భోజనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు



నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అదేవిధంగా నాణ్యమైన భోజనం కూడా పెట్టాలని అన్నారు.పాఠశాల పరిసరా ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉండడంతో సంతోషించారు.విద్యార్థులకు పరీక్షల పట్ల కొన్ని ముఖ్యమైన సూచనాలు అందించారు.తర్వాత విద్యార్థులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల సమస్యలను అడిగి స్వయంగా తెలుసుకున్నారు.విద్యార్థులు మాట్లాడుతూ ప్రత్యేక అధికారులుగా మీరు వచ్చినప్పటి నుంచి మా పాఠశాలలో ఎలాంటి సమస్యలు లేవని ప్రతిదీ మెనూ ప్రకారము మాకు ప్రిన్సిపాల్ దేవి కిషన్ అందించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థుల విషయాలను గమనించిన ప్రభుత్వ ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారు.తర్వాత 10వ,తరగతి విద్యార్థులు మంచిగా చదువుకొని సం"రం పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది ఉన్నారు.



# పల్లా కృషితో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ.

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై:28: సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిల్లాపుర్ గ్రామంలో జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్,పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషితో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సోమవారం రోజు, బిఆర్ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, మరియు పార్టీ నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతు, పల్లా చొరవతోనే అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, ఇండ్లు రానివారు నిరాశ చెందవద్దు మరికొద్ది రోజుల్లో రెండవ విడతలో తప్పకుండా ఇండ్లు వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రజియా, మహ్మద్ అహ్మద్ అలీ, ఏలూరి మల్లయ్య, ఏలూరి నర్సయ్య, కుమార్, ఏలూరి భారతమ్మ, మరియు లబ్ధిదారులు గండు సుదర్శన్, గండు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# సీఐ మన్మధ కుమార్ ను శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం లో 31 వ తారీ కు గురువారం రోజున శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావలసిందిగా చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ కు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు గట్టు సుధాకర్ మరియు మాజీ ప్రధాన కార్యదర్శి గట్టు మల్లేష్ శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు బొలుసని భీమ్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆనందం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామచంద్రయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగని ఎల్లయ్య,భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు అయ్యలగారి కృష్ణయ్య,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగయ్య,సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ తాలూకా జనరల్ సెక్రటరీ కొడుదుటి భాను ప్రకాష్,యువ నాయకులు బాలకృష్ణ,నాగని మురళి పరిశీలించినారు.

# ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి




ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల రవి కుమార్ మాదిగ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలుపరచాలని కోరుతూ కలెక్టర్ కు తేజస్ నందు లాల్ పవార్ కు సోమవారం ప్రజావాణి లో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అంబేద్కర్ అభయహస్తం ద్వారా అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి పన్నెండు లక్షల రూపాయలు ఇవ్వాలని, గత ప్రభుత్వంలో కబరస్తాన్ వైకుంఠధామాల పేరుతో దళితుల వద్ద నుంచి లాక్కొన్న అసైన్డ్ భూములకు హక్కులు కల్పించి పట్టాలని కోరారు.డప్పు, చెప్పు వృత్తిదారులకు నెలకు రూ. 4,000 రూపాయల పింఛను ఇవ్వాలని, గతంలో ఎస్.సి. కార్పోరేషన్ ఇండస్ట్రియల్లో లోన్ తీసుకున్న దళితులకు సబ్సిడీ వెంటనే విడుదల చేసి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్దిదారులైన ఎస్సీ, ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి వారు నిర్ణయించిన యాభై వేలు కాకుండా పది లక్షల రూపాయలను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించి దళితవాడలను అభివృద్ధి చేసి,ఎస్సీ డెవలప్మెంట్ శాఖకు 10 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా దళితులకు సంక్షేమ పథకాలు అందించాలని,. కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే ఎస్సీ, ఎస్టీలకు 25% రిజర్వేషన్లు విద్యాహక్కు చట్టం ద్వారా అమలు చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకు జానయ్య మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చింత సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జీ బొజ్జ పరశురాములు మాదిగ, మొండి కత్తి లింగయ్య, కందుకూరి నగేష్, వీరబాబు, గోపి, నవీన్, మామిడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు



# మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో రామవరం పోలీసుల విస్తృత తనిఖీలు

ప్రజా గొంతుక న్యూస్, జూలై 28/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా రామవరం పోలీస్ సిబ్బంది, రుద్రంపూర్ ప్రాంతంలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా రామవరం టూ టౌన్ సిఐ ప్రతాప్ మాట్లాడుతూప్రతి సంవత్సరం మావోయిస్టు పార్టీలు వారోత్సవాలను నిర్వహించడం, ఈ సమయంలో ఏమైనా విధ్వంసక చర్యలకు పాల్పడే అవకాశం ఉండటంతో పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా, రామవరం పోలీసులు రుద్రంపూర్ వద్ద ప్రధాన రహదారులపై చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, అటుగా వెళ్తున్న ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాం అనుమానాస్పద వ్యక్తులను, వస్తువులను గుర్తించేందుకు ఈ తనిఖీలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.పోలీసులు ఈ తనిఖీలను కేవలం భద్రతా చర్యల్లో భాగంగానే కాకుండా, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించే ఉద్దేశంతోనూ నిర్వహిస్తున్నారు. ప్రయాణికులు పోలీసులకు సహకరించాలని, తమ ప్రయాణ వివరాలను సరిగ్గా తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అనుమానాస్పదంగా ఎవరైనా సంచరించడం చూసినా, ఏదైనా అనుమానాస్పద వస్తువులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.జిల్లా వ్యాప్తంగా అంతర్గత దళాల కదలికలపై నిఘా ఉంచడంతో పాటు, సరిహద్దు ప్రాంతాల్లో కూడా పోలీసులు పహారాను పెంచారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు తెలియజేయాలని అధికారులు కోరారు. మావోయిస్టు వారోత్సవాలు ముగిసే వరకు ఈ తరహా తనిఖీలు, నిఘా కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. ఈ చర్యల వల్ల జిల్లాలో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చూడాలన్నదే పోలీసుల ప్రధాన లక్ష్యం.



# ఆటో డ్రైవర్ల హక్కుల కోసంబీఎంఎస్పోరాటం

లాగిన్ వ్యవస్థలో అవకతవకలు తొలగించాలని డిమాండ్చింతల నందకిషోర్ నేతృత్వంలో ఖైరతాబాద్ ఆర్టీవో ఎదుట ఆందోళన హైదరాబాద్, జూలై 28 (ప్రజా గొంతుక):రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ బీఎంఎస్ ఆటో, టాక్సీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయం ఎదుట సోమవారం బహుళ సంఖ్యలో డ్రైవర్లు ఆందోళనకు దిగారు. చింతల నందకిషోర్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుత్వానికి నినాదాలతో వణికించారు. ఆర్టీవో జాయింట్ కమిషనర్ చే. శివలింగయ్యకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రంలో కీలకంగా పేర్కొన్న డిమాండ్లు ఇవే: ఇప్పటి వరకు షోరూం యాజమానులు, డీలర్లు, ఫైనాన్స్ సంస్థలు స్వచ్ఛందంగా చేసిన లాగిన్లను రద్దు చేయాలి. ఇకపై అన్ని లాగిన్లు ఆర్టీవో అధికారుల సమక్షంలో మాత్రమే జరగాలి. కొత్త ఆటోలను కనీసం ఐదు సంవత్సరాల పాటు ఇతరులకు అమ్మకుండా నిబంధనలు అమలులోకి తీసుకురావాలి.ఆటోలను బ్లాక్లో అధిక ధరలకు విక్రయిస్తున్న షోరూం యాజమానులు, ఫైనాన్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకుని వారి అనుమతులు రద్దు చేయాలి. అర్హులైన ఆటో డ్రైవర్లకు నేరుగా ఆటోలు అందేలా తగిన చర్యలు తీసుకోవాలి. తక్కువ వడ్డీతో బ్యాంకుల ద్వారా ఆటోలు లభించేలా ప్రత్యేక విధానం రూపొందించాలి.ఈ నిరసన కార్యక్రమంలో పెంటయ్య గౌడ్, హబీబ్, సైదులు, శ్రీధర్ రెడ్డి శంకర్, శ్రీనివాస్, సంతోష్, ఫరీద్, గిరిరాజు, కిషన్, జగదీష్, నరేందర్, సలీం, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నిధులు మంజూరు చేయడాన్ని హర్షిస్తూ పాలాభిషేకం చేసిన బీజేపీ నాయకులు

ప్రజా గొంతుక//నర్సాపూర్ జులై28// నర్సాపూర్ నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకుల పాలాభిషేకం.నర్సాపూర్ మండలం లోని నాగుల పల్లి గ్రామ పరిధిలో గల బంజారా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు 3కోట్ల 50లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడాన్ని హర్షిస్తు సోమవారం నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తా లో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్,మెదక్ ఎంపీ రఘునందన్ రావు చిత్ర పటాలకు పాలాభిషేకంచేశారు.ఈ .సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో నీ నరేంద్ర మోడి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో ఎన్నో అభివృద్ధి ,సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు.అందులో భాగంగానే నేడు మారు మూల గ్రామం బంజారా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు నిధులు కేటాయించడం హర్శించ దగ్గ విషయమన్నారు.నరేంద్ర మోడీ 11సంవత్సరాల పాలనలో దేశాన్ని ప్రపంచలోనే అగ్రగామిగా తీర్చి దిద్దారనీ అన్నారు. ప్రధాని,మోడీ,కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదా న్,ఎంపిరఘునందన్ రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మల్లేశం గౌడ్,రాష్ట్ర నాయకులు మురళీ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పపగారి రమేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర్,జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేశ్ యాదవ్,అసంబ్లి కన్వీనర్ రమణా రావు,ఓబీసీ మొర్చా ప్రధాన అధికార ప్రతినిధి పెద్ద రమేష్ గౌడ్,సంగ సాని సురేష్, ఏరుకలి యాదగిరి,రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ



మేడిపల్లి మండలం ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం అందుకున్న –ఓరుగంటి భాస్కర్మేడిపల్లి మండలం/ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ (రిజిస్ట్రేషన్ నెంబర్1094/24 ), వ్యవస్థాపకుడు జాతీయ చైర్మన్ డా.చంటి ముదిరాజ్. మేడ్చల్ జిల్లా, మేడిపల్లి మండలం ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి భాస్కర్ ను నియమిస్తున్నట్టు నియామక పత్రం అందజేశారు. డా. చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, సమర్థవంతమైన చైతన్యవంతమైన నాయకత్వంలో సంస్థ, అలాగే సమాచార హక్కు చట్టం సాధన సమితిని బలోపేతం చేయడానికి మీరు మీ పూర్తి సమయాన్ని శక్తిని వెచ్చిస్తారని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నమ్మకంగా ఉంది అని అన్నారు. అలాగే ఓరుగంటి భాస్కర్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ లో నా సమయాన్ని సాయశక్తుల సమాచార హక్కు కమిటీకి పనిచేస్తానని నాపై నమ్మకంతో మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నందున, కమిటీ సభ్యులకు నేషనల్ అధ్యక్షుడు డా.చంటి ముదిరాజ్ కీ , రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి కి,మల్లం వెంకటేశం, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ కి,ప్రధాన కార్యదర్శి డా వెంకట్ గౌడ్ కి, మేడిపల్లి మండల అధ్యక్షుడు మనోహర్ గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.



# మజీద్ ఈద్గ భూమిపూజ లో కొలను హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 28 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి లో మైనారిటీ సోదరులకు నూతన పీర్ల మస్జీద్ ఈద్గా దాత వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమం సందర్భంగా మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం మైనారిటీ సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ శాలవాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నందిగామ సత్యనారాయణ, కాసాని వీరేష్, కాసాని సుధాకర్, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, మండల మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ కలీల్ ఖాన్, ఎన్ ఎమ్ సీ మైనారిటీ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ షకీల్, సయ్యద్ ఫారూఖ్, సయ్యద్ షకీల్, సయ్యద్ సలీమ్, సయ్యద్ అక్బర్, మొహమ్మద్ . ఖాజా, మొహమ్మద్ చాంద్ పాషా పాల్గొన్నారు.

# అమ్మ నాన్న అనాధ ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

పల్లివాడ జివిఆర్ యువసేన ఆధ్వర్యంలో చౌటుప్పల్ అమ్మ నాన్న అనాధ ఆశ్రమంలో అన్నదానంప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ పుట్టినరోజు వేడుకలంటే కుటుంబ సభ్యులు, బంధు మిత్రులే గుర్తుకు వస్తారు. కొంతమంది మాత్రం తమ పుట్టినరోజును అనాథలతో, వృద్ధాశ్రమంలోని పెద్దలతో జరుపుకుంటుంటారు. కాంగ్రెస్ నాయకులు గంగుల రాజిరెడ్డి యువసేన సభ్యులు ఆ కొద్దిమంది జాబితాలో ఉంటారు. పుట్టినరోజు సందర్భంగా పల్లివాడ జివిఆర్ యువసేన



సహాయంతో చౌటుప్పల్ లో వున్నా అమ్మ నాన్న అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేగాక నిత్యావసర వస్తువులను కూడా వారికి అందించారు. ఈ సందర్భంగా యువసేన సభ్యులు మాట్లాడుతూ రాజిరెడ్డి అన్న జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం అమ్మ నాన్న అన్నదానం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగుల నరసింహారెడ్డి కడారి సత్తయ్య మేకల మల్లేష్ నాగులంచ నరేష్ ఖమ్మం పార్టీ నరసింహ దూదిమెట్ల లింగస్వామి నాంపల్లి కిరణ్ నాంపల్లి రాజు పావురాలు నాగరాజు పెరమండ్ల యాదయ్య మేడి మల్లేష్ కర్రే స్వామి మేకల మహేష్ కళ్లెం వినయ్ కడమంచి సంధ్య స్వామి బొంగు కుమార్ సింగపంగా నరసింహలికేస కిరణ్ ఏటేల్లి పరమేష్ రవీందర్ బందల వీరేష్ చీరబోయిన రవి %స్త్రజతీతీ% యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# టీ ఎస్ యు టి ఎఫ్ సభ్యత్వ కార్యక్రమం ప్రారంభం

గండీడ్ జూలై 28 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం టి.ఎస్.యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వం ప్రారంభించడం జరిగింది. కొంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వం మరియు జనరల్ పండ్ ఉపాధ్యాయులు అందరు చేశారు. ఉపాధ్యాయ సమస్యల పైన నిరంతరం పోరాటం చేసి టీచర్స్ కు వచ్చే ప్రయోజనాలు అందించడంలో టీఎస్ యుటిఎఫ్ ముందు వరుసలో ఉంటుందని జిల్లా అధ్యక్షులు కె.రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో. గండీడ్ మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్,మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు షెగ్గరి వెంకటయ్య, గండీడ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,ఉపాధ్యక్షులు అంకిల్ల గోవిందు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మహిళలకు స్వయం ఉపాధి కల్పన, ఆర్థిక స్వావలంబనే ధ్యేయం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 28 (ప్రజాగొంతుక) : ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 9 మంది క్రిస్టియన్ మైనారిటీ మహిళ సోదరీమణులకు కుట్టు మిషన్ల ను సోమవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి 9 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా పథకం కింద క్రిస్టియన్ మైనార్టీ సోదరీమణులకు ఉచితంగా 9 మందికి కుట్టు మిషన్లు అందచేయడం చాలా సంతోషకరమైన రోజు అని, పేద మహిళ ల జీవితాలలో వెలుగులు నింపిన రోజు అని,మహిళలు ఆర్థికంగా ఎదగడానికి గొప్ప అవకాశంను ప్రభుత్వం కలిపించింది అని, మహిళలు తమ స్వంత కాళ్ళ పై నిలబడి కుటుంబ పోషణ కు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి అని,ఆర్థికంగా ఎదగాలని మనసారా కోరుకుటుంన్నాను అని ఎమ్మెల్యే తెలియచేసారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని, గొప్ప మనసున్న నేత అని, మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది ఒక తెలంగాణ ప్రభుత్వమే అని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రతి ఇంట్లో ఆడబిడ్డ పెండ్లికి భరోసా కల్పిస్తున్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ కుట్టు మిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయి అని, ఈ చక్కటి అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నజియా బేగం మరియు నాయకులు సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, శివ ముదిరాజు, నరేష్ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లిలో ఎస్టీపీ పైప్ లైన్ సమస్యకు పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,ప్రతినిది, జులై 28 (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్, శాంతి నగర్ కాలనీల మధ్య గల ఎస్టీపీ లైన్ లో తలెత్తిన సమస్య పరిష్కారానికి సూపర్ సక్కర్ యంత్రంతో చేపడుతున్న పునరుద్ధరణ పనులను సోమవారం ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ కాలనీలో మురుగు నీటి సమస్య తీవ్రంగా ఉన్న విషయం మా దృష్టికి వచ్చింది. ఔట్‌లెట్ సరిగా లేకపోవడం, లైన్ కుంచించుకోవడం వంటివే దీనికి కారణాలు. వాటిని సరి చేసి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. అవసరమైన చోట మ్యాన్‌హోల్స్ మరమ్మతులు చేసి, ప్రతి మ్యాన్‌హోల్ లో పేరుకుపోయిన పూడికను తొలగించడానికి సూపర్ సక్కర్ యంత్రాన్ని వినియోగిస్తున్నాం, అని అన్నారు. సమస్య మళ్లీ పునరావృతం కాకుండా ముందస్తుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, మౌలిక వసతుల కల్పనకు ప్రతి కాలనీ లో పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు. ప్రజల నుంచి ఏ చిన్న ఫిర్యాదైనా వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించే నిశ్చయంతో ఉన్నామని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. కాలనీ వాసులకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఎస్టీపీ విభాగం జీఎం వాస సత్యనారాయణ, డిజిఎం భార్గవి, మేనేజర్ శిరీష, నాయకులు సందీప్ రెడ్డి, సాదిక్, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.



# ధైర్యమే నిజమైన ఆయుధం

జీ తెలుగు రిపోర్టర్ ఖాజా పాషాను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి"రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకపోతే ప్రమాదాలే" %-% ఎమ్మెల్సీ హెచ్చరిక షాద్‌నగర్, జూలై 28 (ప్రజా గొంతుక):"అసలైన శక్తి మనసులో ఉంటుంది. మానసిక ధైర్యంతోనే మనిషి పెద్ద పెద్ద కష్టాలను తట్టుకోగలడు. ప్రమాద సమయంలో మనోబలమే రక్షక బందంగా నిలుస్తుంది," అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన లిజీ తెలుగు న్యూస్ రిపోర్టర్ ఖాజా పాషా (లడ్డు)లిను ఆయన సోమవారం పరామర్శించారు.శ్రీనగర్ కాలనీలో నివాసంలో కుటుంబ సభ్యులను కలసిన ఎమ్మెల్సీ... ఘటన వివరాలు తెలుసుకున్నారు.పాషా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన,మాట్లాడుతూ"వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలి. ఒక్క క్షణం నిర్లక్ష్యమే జీవితాంతం బాధకు కారణమవుతుంది," అని స్పష్టంగా సూచించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యుగంధర్, మాదేవ్‌పూర్ రవీందర్ రెడ్డి,మీడియా ప్రతినిధులు సాక్షి టీవీ జాకీర్ హుస్సేన్, వి6 రాజేష్, ప్రైమ్9 ఆంజనేయులు గౌడ్, నరసింహారెడ్డి, దిశ రమేష్,బీఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్, శివ చారి, కాట సుధీర్, గుట్ట రాజు, బాదేపల్లి గోపాల్ గౌడ్, తుప్పర రవీందర్, లింగారెడ్డి గూడ వీరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గండీడ్ మండలంలోని వివిధ పాఠశాలలకు చదరంగం బోర్డులు పంపిణీ కార్యక్రమం





గండీడ్ జులై 28ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంపాలమూరు ఎన్నారై ఫోరం చెస్ నెట్వర్క్ టీం ఆధ్వర్యంలో చదరంగం బోర్డులను పంపిణీ చేశారు . ఎన్నారై ఫోరం కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ వివిధ పాఠశాలలకు వచ్చిన ఉపాధ్యాయులందరికీ తెలియజేసేది మీ పాఠశాలలకు చెస్ బోర్డులను తీసుకెళు తున్నారు అక్కడ వెళ్ళాక విద్యార్థులను ప్రోత్సహించేటట్లు చూడాలని కోరడం జరిగింది.మండల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలకు 135 చదరంగ బోర్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జితేందర్ రెడ్డి, ఎన్నారై ఫోరం స్పాన్సర్స్. అనసూయ, సురేందర్, రాజేందర్ ఈ మండలానికి చదరంగ బోర్డులను సమకూర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై వారసులు హరి మాట్లాడుతూ. పిల్లల్లో సృజనాత్మకతను పెంచేందుకే ఈ చెస్ ఆటను ప్రోత్సహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్ , పీటీ రాము, ప్రణితి రెడ్డి కేజీబీవీ ఉపాధ్యాయులు, మినీ గురుకుల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి క్షేత్రంలో ఘనంగా శ్రీగోదాదేవి అమ్మవారి పుట్టినరోజుసంబరాలు





ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ శ్రీ ఆదివారహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి వారి దివ్యక్షేత్రంలో శ్రీగోదాదేవి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా సోమవారం సుప్రభాత సేవ 9 గంటలకు అమ్మవారికి నవ కలశ అభిషేకము,తులసిపూజ,పుష్పాలంకరణ తదుపరి కుంకుమార్చన,ఆరగింపు, మంగళాశాసనము,పల్లకి సేవ తదుపరి తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమములు నిర్వహించడం జరిగినవి.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య. ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్ కుమార్,కోల కృష్ణ ప్రసాద్,గంధం అంజయ్య,వేముల నరసింహారావు, పెనుబేల్లి హనుమంతరావు,మేరిగా కవిత,ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, పి శ్రీనివాసచార్యులు. కుమ్మరి కుంట్ల వెంకటనారాయణ. కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా,యరగాని గోపాలం,యరగాని గురవయ్య,దొంగరి సత్యనారాయణ. మాడుగుల లింగయ్య, గోవింద్' వెంకటేశ్వరరావు,శ్రవణ్ కుమార్, అచ్చాలు,బ్రహ్మం, అనసూర్యమ్మ. ఉషారాణి, ప్రవళిక, ప్రియాంక, విజయలక్ష్మి, నాగలక్ష్మి, అరుణమ్మ, సావిత్రమ్మ,మరియు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



# పకృతి పరిరక్షణ దినోత్సవ అవగాహన కార్యక్రమం

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 28 (ప్రజాగొంతుక) : కొండాపూర్ శారదా హైస్కూల్ లో పకృతి పరిరక్షణ దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందా నరేంద్రబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య %+%. కిషోర్ కుమార్, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ (సెంటర్ ఫర్ ఎర్త్, స్పేస్ సైన్స్ అండ్ ఓసియన్) విచ్చేసి మాట్లాడుతూ పర్యావరణ నాశనం వల్ల అడవులు 33% నుంచి 21%కి తగ్గాయన్నారు. గాలి కాలుష్యంతో ప్రతి సంవత్సరం 70 లక్షల మరణాలు, కలుషిత నీటి వలన 2 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని %ఔనూ%, నీతి ఆయోగ్ గణాంకాలను ఉదహరించారు.తేనెటీగలు, ఊర పిచ్చుకలు వంటి జీవులు అంతరించిపోతున్నాయని హెచ్చరించారు.%=== (=వసబషవ, =వబంవ, =వషఎఎశ్రీవ%) విధానాలను ఆచరించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి చర్యల ద్వారా భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులను అందించగలుగుతామని అన్నారు. అనంతరం విద్యార్థులంతా ప్రకృతి పరిరక్షణ పట్ల తాము కట్టుబడి ఉన్నామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర,



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రాపురం జూలై 28,విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ చైతన్య యాత్ర పేరుతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం దగ్గర నుండి శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం , కందిమల్లాయపల్లె , ఆంధ్ర ప్రదేశ్ వరకు 450 కిలోమీటర్లు పాదయాత్ర విజయవంతంగా జరిగింది,ఈ పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర శివకుమార స్వాములవారు, తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనా చారి , హైదరాబాద్ ఏసిపి కె కిరణ్ కుమార్ , బాపట్ల జిల్లా బిజెపి అధ్యక్షులు కొండముది బంగారు బాబు , పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి ,అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాధం ,మధుచారి పాల్గొనటం జరిగింది, ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ విశ్వకర్మలు అందరం ఐకమత్యంగా ఉండాలని, మన ఐక్యతే మనకు బలమని, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ అధ్యక్షుడు పుష్పగిరి ని మరియు పాదయాత్ర చేసిన వారి బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపి, ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎందరో విశ్వకర్మలు పాల్గొనడం జరిగింది.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి







ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని మాధవరాయినిగూడెంకు చెందిన గ్రామ సీనియర్ నాయకులు మేకల పానకాలు అకాల మరణం చెందడం వలన వారి కుటుంబాన్ని హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే,బీజేపీ రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి పరామర్శించారు తదనంతరం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నేరేడుచెర్ల మండలం చిల్లేపల్లి గ్రామానికి చెందిన గ్రామ సీనియర్ నాయకులు మంత్రి సైదులు,మల్గిరెడ్డి నారాయణ రెడ్డి లను పరామర్శించడం జరిగినది.నేరేడుచెర్ల పట్టణంలో బీజేపీ మండల నాయకులు హిందూజా యొక్క నూతనంగా ఏర్పాటు చేసిన పశువుల దాణా షాప్ ను ప్రారంభించారు ఈ కార్యక్రమాలలో బీజేపీ జిల్లా నాయకులు చింతకుంట్ల సోమిరెడ్డి, ఆకులజగతయ్య మండల,పట్టణ అధ్యక్షులు నాగిరెడ్డి, వెంకటశివ,రాజేష్, నాగయ్య , నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

8

ప్రత్యక్ష ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం
29జులై 2025

# విద్యార్థుల ముఖ హాజరు 100 శాతం ఉండేలా చర్యలు తీసుకోండి - డీఈఓ రమేష్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :- జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ముఖ హాజరు శాతం 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి (డీఈఓ) ఏ. రమేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని ముష్టిపల్లి ప్రాథమిక పాఠశాల, ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెరుమల్లపల్లి ప్రాథమిక పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ, విద్యార్థుల ఉపస్థితిపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి ఒక్క విద్యార్థి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పదవ తరగతి గణిత బోధనను పరిశీలించిన ఆయన, విద్యార్థుల్లో సామర్థ్యాన్ని పెంపొందించేలా బోధనా విధానాన్ని మెరుగుపరచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు నూతన విద్యా విధానాలను అమలు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యంగా అమలు చేసి, మెనూను అనుసరిస్తూ రుచికరమైన ఆహారం అందించాలన్నారు. అలాగే పాఠశాలలకు హాజరయ్యే ఉపాధ్యాయుల వివరాలను కూడా పరిశీలించారు. గత ఏడేళ్లుగా మూతపడ్డ పెరుమల్లపల్లి ప్రాథమిక పాఠశాల ఈ ఏడాది 'బడిబాట' ద్వారా పునః ప్రారంభమైందని, ప్రస్తుతం అక్కడ 15 మంది విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు ఉన్నారని తెలిపారు. పాఠశాలకు మరిన్ని ఉపాధ్యాయులను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. నూతనంగా చేరిన విద్యార్థులను యూడైయిస్ (యు.డి.ఐ.ఎస్.ఈ ప్లస్) లో తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచి తల్లిదండ్రులలో నమ్మకాన్ని పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ తనిఖీలలో డీఈఓతో పాటు సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ నూరుద్దీన్ కూడా పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దు






మద్యపానం మరియు డ్రగ్స్ కి అలవాటు పడకుండా బాగా చదువుకొని,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలి.కులకచర్ల ఎస్సై.రమేష్ కుమార్.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం మరియు కుల్కచర్ల ఎస్ఐ.రమేష్ కుమార్ పోలీసుల ఆధ్వర్యంలో ముజాహిద్ పూర్ ఆదర్శ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ జ్యోతి హెప్సిబా సమక్షంలో యువత,విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ.రమేష్ కుమార్ పోలీస్ కళాబృందం మరియు ప్రిన్సిపాల్ జ్యోతి హెప్సిబా మాట్లాడుతూ "జీవితంలో ఉన్నతంగా జీవిస్తూ,మీ కుటుంబానికి అండగా ఉంటూ, సమాజానికి మేలు చేయాలనుకనే మీలాంటి యువతకు,అవరోధంగా లేదా అడ్డుపడే నాలుగు అంశాల గురించి" విద్యార్థి విద్యార్థులకు అవగాహన చేయడం జరిగినదని అన్నారు.అందులో ఒకటి ప్రేమ, రెండు బాల్య వివాహాలు,మూడు పోక్సో కేసులు మరియు నాలుగు మత్తు పదార్థాలకు బానిస కావడం. విద్యార్థులు ఎవరు కూడా ఈ వయసులో ప్రేమ జోలికి వెళ్లకుండా ఉపాధ్యాయులు చెప్పినా పాఠాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని బుద్ధిగా చదువుకోవాలని సూచించారు.అలాగే ప్రేమ అనే ముసుగులో పడకుండా,యుక్త వయస్సు రాకుండానే వెళ్లిపోయి ఎవరికి తెలియకుండా పెళ్లిళ్లు చేసుకోవడం వలన మీ జీవితాన్ని స్వయంగా మీరే నాశనం చంసుకుంటున్నారని అన్నారు.అలాంటి వారిపై ఫోక్సో కేసులు నమోదు చేసి చట్టపరమైన శిక్షలు వేయిస్తున్నామని హెచ్చరించారు.అలాగే మీకు తెలిసిన వారిలో ఎవరికైనా బాల్య వివాహం చేయదలుస్తుంటే వెంటనే 1098 కి కాల్ చేసి వివరాలు తెలుపవలసిందిగా కోరారు. మద్యపానం మరియు డ్రగ్స్ కి అలవాటు పడకుండా బాగా చదువుకొని,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని తెలిపారు.సమాజానికి ఉపయోగపడే విధంగా ఉన్నతంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,పోలీసులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట బోనాల మహోత్సవం




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మరియు బోనాల మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ వారు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమాలు 30.7.2025 బుధవారం రోజున ఉదయం 9 గంటలకు యాగశాల ప్రవేశం గణపతి ఆరాధన రక్షాబంధనం అఖండ దీపారాధన అమ్మవారి విగ్రహ జలాధివాసము దాన్యాధివాసము శయ్యాది వాసము ఆదివాస హవనం అమ్మవారి మూలమంత్ర హవనం 31.7.2025 గురువారం రోజున ఉదయం 9:30 నుండి జయాధి హెూమములు బలిహరణ ఉదయం 11:30 నిమిషముల నుండి మధ్యాహ్న ఒంటిగంట వరకు శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం దిష్టికుంభం అమ్మవారి దర్శనం ఆశీస్సులు తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించడం జరుగుతుంది.తదనంతరం బొమ్మ మైసయ్య అండాలు దంపతులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.అదేవిధంగా 1.8.2025 శుక్రవారం రోజున ఉదయం 6 గంటలకు నుండి బోనాల సమర్పణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కమిటీ అద్యక్షులు జిన్నమోని రామకృష్ణ తెలియజేసారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర ప్రసాదాలు అన్నప్రసాదాలు సేకరించవలసిందిగా తెలియజేశారు. దేవాలయ నిర్మాణానికి సహకరించిన దాతలు అందరికీ పేరుపేరునా దేవాలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎరుగండ్లపల్లి లో అక్రమ నిర్మాణం. అధికారం నిర్లక్ష్యం పై ఆరోపణలు.




(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలంలోని ఎర్రగండ్లపల్లిగ్రామపంచాయతీలో ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణం చర్చ నియాంశముగా విషయంగా మారింది. లో 336 గజాల ప్రభుత్వ భూమిలో వ్యక్తి అనుమతులు లేకుండా ఇంటిని నిర్మిస్తున్నాడు. ఈ నిర్మాణం పై గతంలో తహసిల్దార్ కు ఫిర్యాదు చేయగా ,అప్పటి తహసిల్దార్ సంఘమిత్ర నిర్మాణాన్ని తక్షణమే తొలగించాలని ఉత్తర్వులు జారీ చేశారు. వాటి ప్రకారం అధికారులు నిర్మాణాన్ని నిలిపివేసి సంబంధిత వారిని హెచ్చరించారు. కానీ వాటిని పట్టించుకోకుండా ఇప్పుడు మళ్లీ ఇంటి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నాడు అనుమతులు ధ్రువపత్రాలు లేకుండానే ఈ ఇంటి నిర్మాణం జరుగుతుండడమే కాదు ఆన్లైన్లో ఇంటి నెంబర్గా నమోదు ఉండటం ప్రశ్నార్థకంగా మారింది. పంచాయతి సెక్రటరీ ప్రోత్సాహంతోనే ఈ అక్రమం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నాయి. తప్పుడు ధ్రువ పత్రలతో ఆన్లైన్లో నమోదు చేయడం అధికారుల నిర్లక్ష్యాన్ని ఈ అంశాన్ని ఆన్లైన్లో నమోదు చేయడం అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతుంది. ఈ అంశాన్ని సిద్ధగోని వెంకటేష్ జిల్లా ఆర్డీవో చండూర్ కు ఫిర్యాదు చేశారు. తప్పుడు ధ్రువపత్రాలతో ఇంటిని నమోదు చేసిన ధ్రువ పత్రాలతో రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని సంబంధిత అధికారులపై నారాయణపై చర్చించుకోవాలని కోరారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రభుత్వ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకున్న వారిని ప్రోత్సహించడం సరికాదని స్థానికులు మండిపడుతున్నారు. బాధ్యతగల సెక్రటరీ పై విచారణ జరిపి ఇలాంటి తప్పిదాలు మరలా జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.







# శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రాపురం జులై 28, రామచంద్రపురం డివిజన్ 5 వ బ్లాక్ లో ఉన్న శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో 1.30 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించిన రెండు ఫ్లోర్ల ఫంక్షన్ హాల్ ను స్థానిక బస్తీ మహిళలు పెద్ద ఎత్తున్న మంగళహారతులతో స్వాగతం పలికి స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ,ఎమ్మెల్సీ అంజిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఫంక్షన్ హాల్ ముందు భాగంలో చెట్లు నాటడం జరిగింది.వారితో స్థానిక బస్తీ వాసులు,నాయకులు,కార్యకర్తలుఅధికారులు.



# మీ సేవ కేంద్రాల ద్వారా మరిన్ని సేవలు.

ఈ-జిల్లా మేనేజర్ శివ.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. ప్రభుత్వకార్యాలయాలచుట్టుతిరగకుండామీసేవకేంద్రాలద్వారాప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వంచర్యలుతీసుకుందని,ఇందులోభాగంగా తాజాగా వివాహ రిజిస్ట్రేషన్లు,మార్కెట్ విలువ సర్టిఫికెట్లు జారీకి స్లాట్,బుకింగ్,సదుపాయం అందుబాటులోకి వచ్చిందని ఈ -జిల్లా మేనేజర్,శివఒకప్రకటనలో తెలిపారు. వివాహ రిజిస్ట్రేషన్,మార్కెట్ వాల్యుయేషన్,పత్రాలను సోమవారం నుండి మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్,చేసుకునిపొందవచ్చుననిఆయనతెలియజేశారు. ఇందుకోసం యువతి,యువకులు తమ ఆధార్,వయస్సు ధృవీకరణ,ఇరువైపుల వారిపెళ్లిపత్రికలు,తల్లిదండ్రులవివరాలు,రెండుపెళ్లిఫోటోలు,ముగ్గురుసాక్షులఆధార్,కార్డులు మీసేవ కేంద్రంలో అందజేయాల్సిఉంటుందనీఆయనతెలియజేశారు.గృహ నిర్మాణాలు, బ్యాంకు రుణాల కోసం వ్యవసాయేతరభూములకు మార్కెట్ విలువను నిర్ధారించేవాల్యుయేషన్ ధ్రువపత్రాలను గతంలో రిజిస్ట్రేషన్,కార్యాలయంలో మాన్యువల్ గా తీసుకోవాల్సిఉండేదని, ప్రస్తుతం వీటిని కూడా మీసేవ కేంద్రాలలో స్లాట్ బుక్,చేసుకొనిపొందవచ్చునిఈ-సేవజిల్లామేనేజర్ శివ తెలిపారు. ఇందుకోసం ఆధార్ కార్డు,ఇల్లు,స్థలండాక్యుమెంట్లు,పన్ను రసీదు అందజేయాల్సిఉంటుందని ఆయనఅన్నారు. ఇట్టి సేవలను ప్రజలకు అందించేవిధంగాసోమవారం గూగుల్ మీట్ ద్వారామీసేవఆపరేటర్లకుశిక్షణఇవ్వడంజరిగిందని ఆయన తెలిపారు. జిల్లాప్రజలుఇట్టిఅవకాశాన్నిసద్వినియోగంచేసుకోవాలని ఆయన కోరారు.



# సౌరం రాజు మృతి చాలా బాధాకరం

-దశదిన కర్మలో కంటనీరు పెట్టుకున్న గ్రామస్తులు ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):గ్రేటర్ వరంగల్ వర్ధన్నపేట నియోజకవర్గం14వ డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన సౌరం రాజు ఇటీవల పది రోజుల క్రిందట అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.సోమవారం దశదినకర్మ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ సౌరం రాజు చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబానికి ఓదార్చి మనోధైర్యం తెలిపారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అతని సేవలు గురించి చర్చి దగ్గర టీవీ ద్వారా రాజు పాటలతో చూస్తున్న జనం కంటనీరు పెట్టుకున్నారు అతడు చేసిన సేవ కార్యక్రమాలు గుర్తులు మరువలేని అని మహేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో సౌరం దేవదాసు,హెచ్ వై డి సౌరం రాజు,సౌరం అలీ బాబు,సౌరం ఐలయ్య,సౌరం అబిలాష్ యూత్ నాయకుడు అఖిల్,జంగాలపెల్లి రాజు,వివిధ నాయకులు పాల్గొన్నారు.

మంగళవారం
29జులై 2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు

## 8000 కోట్లు విడుదల చేయాలని మహాధర్నా

భువనగిరిలో 5000మంది పైగా విద్యార్థులతో మహార్యాలీ రాస్తారోకో భువనగిరిలో దద్దరిల్లిన విద్యార్థుల ధర్నా

గవ్వల భరత్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్! చౌటుప్పల్



వేల మంది విద్యార్థులతో మహా ధర్నా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్. కృష్ణయ్య మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ బాబు ఆదేశం అనుసారం తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్స్కాలర్షిప్ లు ఫీజు బకాయిలు.. హాస్టల్ సొంతభవనాలు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని గవ్వల భరత్ డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని వేలాదిమంది విద్యార్థులు భువనగిరి బాయ్స్ ప్రభుత్వ కాలేజ్ నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ, రాస్తారోకో, పోలీసులు ఆపడంతో ధర్నా 8000 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు ఎనిమిది వేల కోట్లు వెంటనే విడుదల చేయాలి ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్సుకు సొంతభవనాలు నిర్మించాలి అప్పై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది గ్రూప్1,2,3, పోస్టుల టీస్ నుండి టీజీ కి పేర్లు మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్కైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ కృష్ణన్న కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్ కృష్ణన్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు బస్సులు దానాలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ, సామాజికవేత బట్టు రామచంద్రయ్య బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, అరుణ్ నాయక్, నల్ల గుణవర్ధన్, చిల్లర రాకేష్, సందీప్, నగేష్ యాదవ్, గిరిధర్, లోకేష్, తరుణ్ తేజ్, శిరీష మనీ తదితరులు పాల్గొన్నారు.



## పేకాట రాయుళ్ళ అరెస్ట్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ 28/జులై గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు గొల్లపల్లి ఎస్సై శ్రీ ఎం కృష్ణ సాగర్ రెడ్డి గారు పేకాటరాయుళ్లపై దాడి చేయగా, గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద గల 7380 /- రూపాయలు మరియు నాలుగు సెల్ ఫోన్లను సీజ్ చేసి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టనైనది. ఈ సందర్భంగా ఎస్ఐ గారు మాట్లాడుతూ గొల్లపల్లి మండల పరిధిలో ఎలాంటి నిషేధిత ఆటలు ఆడడం గాని , ఆటలాడే వారిని ప్రోత్సహించడం గాని చేయరాదు. మీ గ్రామంలో పేకాట ఆడుతున్నట్టు తెలిసిన యెడల అట్టి సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేసిన, వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం అని ఎస్ ఐ ఎం కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు

## కె.వి. పురం ఎంపీపీ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



మండల పరిధిలోని కే వీరభద్రపురం ప్రాథమిక పాఠశాల యొక్క సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచిలి వంశీకృష్ణ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ కె.వి.పురం శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని స్థానిక సమస్యల పట్ల సర్వే నిర్వహించగా..శాఖ సభ్యులతో పాటుగా యలమంచిలి వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ కె.వి.పురం స్కూల్లో టాయిలెట్స్ సరిగ్గా లేవని, మంచినీళ్ళ బోరు పనిచేయడం లేదని, తరగతి గదుల నిర్మాణం అసంపూర్తిగా ఆగిపోయిందని వెంటనే ఈ సమస్యలను తీర్చాలని అధికారులను ఆయన డిమాండ్ చేశారు. ఒకటే తరగతి గదిలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఉన్న మొత్తం విద్యార్థులను ఉంచుతున్నారని ఆయన అన్నారు. బోర్ కూడా పూర్తిగా పాడైపోయిందని స్కూల్ వర్కింగ్ టైం లో మిషన్ భగీరథ నీరు రాకపోతే పిల్లలందరూ ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుందని అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. అలాగే కెవి పురంలో చాలా వీధుల్లో సిసి రోడ్లు లేవని గ్రామస్తులు నడపడానికి కనీసం గ్రావెలైన పోయాలని ఆయన కోరారు. వర్షాలు వల్ల రోడ్లు మీద గుంటల్లో నీరు నిలబడి బురద మాయమైంది అని, అలాగే పిచ్చి మొక్కలు మొలసి పాములు,తేళ్లు తిరిగే పరిస్థితి ఉందని ఆయన అన్నారు. అలాగే పాత స్మశానానికి వెళ్లే దారి కూడా తిరిగి ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి పూసం వెంకన్న బాబు, మాజీ సర్పంచ్ అచ్చిరాజు, కాక బుచ్చిరాజు, ఆలం రమేష్, కాక అనసూర్య, ఆలం రాజ్యలక్ష్మి, పూలమాద్రి రాము, తుర్రం రామకృష్ణ, సోడి వెంకటేష్, ఆలం నాగేశ్వరావు, గట్టుపల్లి చెల్లమ్మ, పూసం రంగమ్మ, మద్రి వెంకటరమణ, పాంద్ర లక్ష్మి, కద్ర రాము తదితరులు పాల్గొన్నారు.





## వ్యాపారమే కాక అనేక సామాజిక కార్యక్రమాల్లో ముందుంటాము

రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: జులై:28 క్రెడాయీ ద్వారా రియల్ ఎస్టేట్ వ్యాపారమే కాక అనేక సామాజిక కార్యక్రమాల్లో ముందుంటుందని క్రీడాయి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, జిల్లా ఛాంబర్ చైర్మన్ బండారు ప్రసాద్ అన్నారు. సోమవారం కన్ఫడే రేషన్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యవర్గ సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ హరితహారం చలివేంద్రాలు ఇంజనీర్స్ డే లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేసే కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంఘంలో ఉన్న సభ్యుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, క్రీడై జిల్లా భవన నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమంచి రాజలింగం, నాంపల్లి మనోహర్, దూదిపాల వెంకటరెడ్డి,అల్లి మల్లికార్జున్, బొడ్డు పల్లి సతీష్, శిఖిలం పట్ల పృథ్వి రాజు,పున్న పవన్ కుమార్, ఎన్నికల అధికారులు శ్రీధర్ రెడ్డి, సముద్రాల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నిక...జిల్లా చైర్మన్ గా బండారు ప్రసాద్, అధ్యక్షుడిగా బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎలక్టెడ్ ప్రెసిడెంట్ గా ఆమంచి రాజ లింగం, జనరల్ సెక్రటరీగా నాంపల్లి మనోహర్ కోశాధికారిగా దూదిపాల వెంకటరెడ్డి ఉపాధ్యక్షులుగా ఎదుర్ల శ్రీధర్ రెడ్డి సముద్రాల శ్రీనివాసరావు ఆవుల శ్రీను మందడి వెంకట్ రెడ్డి జాయింట్ సెక్రెటరీగా గుండబోయిన వెంకన్న బొడ్డుపల్లి సతీష్ పృథ్వి రాజ్ రామారావు ఆర్గనైజింగ్ సెక్రటరీగా వంగాల అనిల్ రెడ్డి,ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## ప్రజల్లో చట్టాల పట్ల అవగాహన,భద్రత పట్ల బాధ్యత పెరిగేలా అవగాహన కల్పిస్తాం....

బి.సాయిప్రశాంత్......ఎస్ ఐ. హాలియా పోలీస్ స్టేషన్ (నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ :జులై:28 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా,నేను మరియు విలేజ్ పోలీస్ ఆఫీసర్ హెచ్ సి 2123 ఎన్. శ్రీనివాస్ కలసి అనుముల మండలం మారేపల్లి గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించాము.కార్యక్రమంలోగ్రామస్తులకు శాంతి భద్రత పరిరక్షణపై అవగాహన కల్పించాము.సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ సరళమైన భాషలో సూచనలు ఇచ్చాము.ప్రజల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసం పెంపొందించేలా, ప్రజా సహకారం అవసరమన్న దృష్టితో చర్చలు జరిపాము.అలాగే గ్రామాల్లో ట్రాక్టర్లు ఎక్కువగా నడుపుతూ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలను వాడుతున్న పరిస్థితి గమనించాం. అందుకు సంబంధించి:వాహనదారులకు మోటారు వాహన చట్టం ప్రకారం అవసరమైన డాక్యుమెంట్లపై అవగాహన కల్పించబడింది.డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్,ఆర్సి, ఫిట్నెస్ తప్పనిసరి అని తెలియజేయబడింది.భవిష్యత్తులో నిర్వహించే వాహన తనిఖీల్లో సంబంధిత డాక్యుమెంట్లు లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించాం.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చట్టాల పట్ల అవగాహన, భద్రత పట్ల బాధ్యత పెరిగేలా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం.





## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా ఆర్థిక సహాయం.

మద్దూరు,మండలం::ప్రజాగొంతుక,ప్రతినిది::(ఏలూరి,బాలకృష్ణ) జులై: 28: చేర్యాల పట్టణానికి చెందిన కూరేళ్ల తిరుపతి గౌడ్ అనారోగ్య కారణంతో ఇటీవలే మరణించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, చేర్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకుల చేత 5000 (ఐదు వేల రూపాయలను), మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముత్యాల బాల నరసయ్య, జిల్లా నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముత్యాల నాగేశ్వరరావు, మునిసిపల్ ఫ్లో లీడర్ మంగోల్ చంటి, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, యూత్ ఇన్చార్జి శివ గారి అంజయ్య, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, వార్డు ఇన్చార్జిలో మంచాల కొండయ్య, పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్, నర్ర ఐలయ్య, ఔషర్ల వెంకటేష్ కిషోర్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రజావాణిలో జోనల్ కమీషనర్ ను కలిసిన జగదీశ్వర్ గౌడ్




శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 28 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డే తో జగదీశ్వర్ గౌడ్ చర్చించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్,కిరణ్,సంగమేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు

**చండూరు మండల కేంద్రం :(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): చండూరు మండల కేంద్రంలో**



ఎమ్మార్పీఎస్ విహెచ్పి ఎస్ చేయూత పెన్షన్దారుల మునుగోడు నియోజకవర్గ స్థాయి సమావేశం ఎమ్మార్పీఎస్ చండూరు మండల అధ్యక్షుడు ఆకారపు ఏసు మాదిగ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ గౌరవ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు పెన్షన్ దారుల పెన్షన్ పెరగాలని మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు చేనేత కార్మికులకు కల్లుగీత కార్మికులకు బీడీ కార్మికులకు ఒంటరి మహిళలకు ఎలక్షన్ల ముందు తమ పార్టీ మేనిఫెస్టోలో పెన్షన్లు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది ఆ హామీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న పెన్షన్దారుల సమస్యలను పట్టించుకోవడం లేదు అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే విధంగా వృద్ధులకు వితంతువులకు 2000 ఉన్న పెన్షన్ 4000 కు, వికలాంగులకు 4000 ఉన్న పెన్షన్ 6000 కు, శరీరంలో నరాలు కండరాలు సచ్చుబడినటువంటి వికలాంగులకు 15000 పెన్షన్ ఇవ్వాలని గౌరవ మందకృష్ణ మాదిగ గారు పోరాడుతున్నారు కావున ఈ ఉద్యమంలో ప్రతి గ్రామం నుంచి ప్రతి పెన్షన్దారులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ఉన్న పెన్షన్ దారులను కూడగట్టి ఆగస్టు ఒకటవ తేదీన మిర్యాలగూడలో జరిగే నల్లగొండ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఉప్పల్ కొనిచ్చారు. ఆగస్టు 13వ తేదీన హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో జరిగే పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం ఈ రోజు నుండే ప్రతి గ్రామము మండలంలో పెన్షన్ దారుల కమిటీలు వేసుకొని వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత కార్మికులు కల్లుగీత కార్మికులు బీడీ కార్మికులు అందరూ ఏకమై పెన్షన్ పెంచుకొని సాధించే అంతిమ యుద్ధంలో పాల్గొనడానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్ మాదిగ ,బరిగల లింగయ్య మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షుడు కురుపాటి శంకర్ మాదిగ, మునుగోడు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పందుల అంజయ్య మాదిగ, వికలాంగుల మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న, తలారి సహదేవులు, మ్యాతరి రాములు, ముత్యాలు, కొండ అలివేలు ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ విరిగి చరణ్ మాదిగ ,నరేష్ మాదిగ నరసింహ మాదిగ లింగయ్య మాదిగ ,వంశి మాదిగ, నరసింహ మాదిగ ,శంకర్ మాదిగ వికలాంగుల నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి ఆవరణలో ఉన్న నర్సింగ్ హాస్టల్లో తప్పిన ప్రమాదం



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదె నవీన్):వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి ఆవరణలో ఉన్న నర్సింగ్ హాస్టల్లో నిన్న రాత్రి నర్సింగ్ హాస్టల్లో స్లాబ్ పెచ్చులు ఉడిన పైకప్పు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన నర్సింగ్ విద్యార్థులు హాస్టల్ శీదిలవస్థకు చేరిన మరమ్మత్తులు చేయనీ అధికారులు.ఇకనైనా అధికారులు హాస్టల్ మరమ్మత్తులు చేయగలరని విద్యార్థులు కోరుకుంటున్నారు.

# పెంజెర్లలో యువతి అనుమానాస్పద మృతి హత్య కోణంలో దర్యాప్తు

**పరారీలో రోహిత్ తీవ్ర కలకలం షాద్‌నగర్, జూలై 28 (ప్రజా గొంతుక ప్రతినిధి):**



రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజెర్ల గ్రామంలో సోమవారం చోటుచేసుకున్న యువతి మృతిచేసిన ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఇంట్లో మంచం పై అనుమానాస్పదంగా మృతదేహంగా కనిపించిన రుచిత (17) మృతికి సంబంధించి పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో ఆమె సోదరుడు రోహిత్ పరారీలో ఉండటం, తల్లిదండ్రులు ఆయన మీదే అనుమానం వ్యక్తం చేయడం ఇప్పుడు కొత్త మలుపులకు దారితీస్తోంది. గ్రామస్థులు సంఘటనపై దిగ్భ్రాంతికి లోనయ్యారు.అక్క చనిపోయింది.. తమ్ముడు కనిపించడంలేదు!పెంజెర్లకు చెందిన రాఘవేందర్ (42) దంపతులకు ఇద్దరు సంతానం %-% కూతురు రుచిత, కుమారుడు రోహిత్. సోమవారం మధ్యాహ్నం ఇంటి పక్కనే ఉన్నవాళ్లు రుచిత మంచం మీద చనిపోయి ఉన్నట్టు గమనించి, తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. వారు ఇంటికి చేరుకుని చూసేసరికి ఆమె ఇప్పటికే మృతి చెందినట్టు తెలిసింది. వెంటనే కొత్తూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించగా, రుచిత తమ్ముడు రోహిత్ అక్కడ లేదని, అతను పరారీలో ఉన్నట్టు తెలిసింది. దీంతో పోలీసులు హత్య కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.వారి కళ్లముందే విషాదం..!తల్లిదండ్రులు తమ కుమారుడే ఈ దారుణానికి పాల్పడి ఉండొచ్చని భావిస్తున్నారు. “ఇదేమి తలపోయాం, అక్కచెల్లెళ్ల మాధుర్యాన్ని మరిచిపోయి రక్త సంబంధాన్ని చించడమేంటీ?” అంటూ కన్నీళ్లు విడుస్తున్నారు.వదంతులకు ఊతమిచ్చే మౌనంఘటన అనంతరం గ్రామంలో గుసగుసలు, అనుమానాలు బలపడుతున్నాయి. రుచిత మృతికి కారణం ఏంటి? ఎందుకిలా జరిగింది? రోహిత్ ఎందుకు పరారీ అయ్యాడు? అనే ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానాలు లేవు. ఒకే ఇంట్లో ఈ విధంగా ఘటనలు జరగడం గ్రామస్థులను భయభ్రాంతులకు గురిచేస్తోంది.పోలీసుల నుంచి సమగ్ర నివేదిక ఎప్పుడూ?“ఈ కేసును హత్య కోణంలో పరిశీలిస్తున్నాం. నిందితుడైన రోహిత్ కోసం గాలింపు జరుగుతోంది. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించాం. నిజాలు త్వరలో వెల్లడిస్తాం” అని కొత్తూరు ఎస్సై మీడియాకు తెలిపారు.ప్రశ్నలు మిగిలినప్పుడు న్యాయం ఊహలకే పరిమితం..!ఈ ఘటనపై నిజాలు త్వరగా వెలుగులోకి రావాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని గ్రామస్థులు, ప్రజా సంఘాలు, పలువురు కోరుతున్నారు. ఒకవేళ నిందితుడు తనవాడైతే%ా% ఈ హత్య వెనుకున్న కారణాలేంటన్నది పోలీసులపై ఆధారపడి ఉంది.

# డెలివరీబాయ్ మీద దాడి కేసులో ముగ్గురు యువకుల రిమాండ్

జగద్గిరిగుట్ట జులై 28 ( ప్రజా గొంతుక ) జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ రోడ్డులో ఈ నెల 7వ తేదీన సాయంత్రం ఎం.శ్రీకాంత్ అనే డెలివరీ బాయ్ తన డ్యూటీ ముగించుకుని ఇంటికి వస్తున్న సమయంలో ముగ్గురు వ్యక్తులు వేగంగా ఒకే ద్విచక్ర వాహనం పై కట్స్ కొడుతూ వస్తున్న విషయాన్ని గమనించి ఎందుకు అట్లా చేస్తున్నారని అడిగి బైక్ హారన్ కొట్టినందుకు శ్రీకాంత్ అనే వ్యక్తి పై ముగ్గురు యువకులు విచక్షణ రహితంగా దాడి చేసి గాయపర్చిన కేసులో జగద్గిరిగుట్ట పోలీసులు ముగ్గురు యువకులను రిమాండ్ చేశారు. జగద్గిరిగుట్ట ఇన్స్పెక్టర్ నర్సింహా తెలిపిన వివరాల ప్రకారం....జగద్గిరిగుట్ట రిక్షా పుల్లర్స్ కాలనీకి చెందిన అనిమల దీపక్, శ్రీనివాస్ నగర్ కు చెందిన కడం వసంత్,జగద్గిరిగుట్ట ఎన్టీఆర్ నగర్ కు చెందిన ఈ. అర్జున్ గౌడ్ అనే ముగ్గురి యువకులను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లుగా తెలిపారు.

# పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కోర్సా రామకృష్ణ ఎన్నిక



ప్రజా గొంతుక జూలై 28 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మొగరాల గుప్ప గ్రామానికి చెందిన కోర్సా రామకృష్ణ.జూలై 27 న హైదరాబాద్ మార్క్స్ భవన్ లో జరిగిన ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రస్తుతం ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా ఉన్నారు.

# సీత్లా భవాని జాతరలో జర్పుల దశరథ్ నాయక్

**బంజారా సంప్రదాయాలకు బ్రతుకు పలుకులు.. తండా వారితో కలిసి పండుగ సంబరాలుకడ్తాల్, జూలై 28 (ప్రజా గొంతుక ప్రతినిధి):** కడ్తాల్ మండలంలోని నార్లకుంట తండాలో సోమవారం సీత్లా భవాని జాతర వేడుకలు ఆవేశభరితంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ ను స్థానికులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ, “సీత్లా భవానిని బంజారా ప్రజలు తమ భక్తి భావంతో కొలుస్తారు. మంచి వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఏటా ఈ పండుగను నిర్వహిస్తారు” అన్నారు.



తండాల సంస్కృతి, సంప్రదాయాలు మన బతుకుబిడ్డలవీ అని, వాటిని భవిష్యత తరాలకు అందించే బాధ్యత మనందరిదీ అని ఆయన హితవు పలికారు.తండా ప్రజల నుంచి ఘన సన్మానంకార్యక్రమానికి విచ్చేసిన దశరథ్ నాయక్‌కి నార్లకుంట తండా వాసులు శాలువాతో సత్కారం చేశారు. కార్యక్రమానికి మాజీ సర్పంచ్ పూజా దేవా, మాజీ ఎంపిటీసీ ప్రియా, రమేష్ నాయక్, హానీయా, రామచందర్, యాదయ్య, హరికృష్ణ, బిచ్చ, నర్రాజ్, రవి, భాస్కర్, శీను, వినోద్, గణేష్, హరి, రూప్ సింగ్, శ్రీను తదితర యువకులు, తండా పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# బోర్డులకే పరిమితమైన క్రీడా ప్రాగణం.




(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ) నాంపల్లి మండలం నేరెళ్ల పల్లిగ్రామంలో క్రీడా ప్రాగణం బోర్డులకే పరిమితమయ్యాయి. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు యువతకు క్రీడారంగంలో రాణించాలని సంకల్పంతో గత ప్రభుత్వం లక్షలు వేచి క్రీడా ప్రజలను ఏర్పాటు చేశారు. చెరువులలో స్కూల్స్ స్థలంలో ఏర్పాటు చేశారు. అనువైన స్థలం లేక బోర్డులకే పరిమితమయ్యాయి .గ్రామీణ విద్యార్థులు యువత క్రీడారంగంలో రాణించలేకపోతున్నారని స్థానికులు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## బ్రీతింగ్ చక్కర్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఏజెన్సీ మండలాలలో ప్రభుత్వ హాస్పటల్లో బ్రీతింగ్ చక్కెర్ గ పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని ఏఎస్పీ, ఏవీఎస్ పి సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు సోందే మల్లు దొర సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో వినతి పత్రం అందజేశారు. బ్రీతింగ్ చెక్కర్లుగ పనిచేస్తున్న ఉద్యోగులకు గత సంవత్సర కాలం నుంచి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వారి సమస్యలను గుర్తించి వారికి వేతనాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ చర్ల మండల ఇంచార్జ్ నాయకులు శ్యామల గోవిందు, రామలక్ష్మి, వర్కర్లు విశ్వనాథ్, సునంద్, ప్రశాంత్, సాయిబాబు, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## నదిలో మృతదేహం లభ్యం

ప్రజాగొంతుక (పాపన్నపేట, జులై 28)ప్రమాదవశత్తు ఓ యువకుడు నీటిలో గల్లంతైన సంఘటన పాపన్నపేట మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు.. బాచారం గ్రామానికి చెందిన షాబాజ్ (25) ఆదివారం స్నేహితులతో కలిసి ముద్దాపూర్ శివారు లోని మంజీరా నది వంతెన వద్దకు వెళ్లాడు. సరదాగా నదిలోకి దిగాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో గల్లంతయ్యాడు. స్నేహితులు కుటుంబీకులకు,పోలీసులకు సమాచారం అందించారు. గజ ఈతగాళ్ళ సహాయంతో ఆదివారం,సోమవారం నదిలో గాలింపు చేపట్టగా అతడి మృతదేహం లభ్యమైంది. మృతుడి తండ్రి గౌస్ పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు .

## టిఎస్ టి టి ఎఫ్ లో భారీ చేరికలు



ప్రజా గొంతుక న్యూస్/భద్రాద్రి:భద్రాది కొత్తగూడెం జిల్లా కేంద్రంలో టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్ ఆధ్వర్యంలో టిఎస్ టిటిఎఫ్ సభ్యత్వం తీసుకున్న ఎస్ టి యు మాజీ జిల్లా అధ్యక్షులు, టీటీఫ్ వ్యవస్థాపక సభ్యులు బానోత్ మంగీలాల్, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు బట్టు చందర్, టీటీఫ్ వ్యవస్థాపక నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థ - తల్లిదండ్రుల సంఘం వ్యవస్థాపకులు మరియు %ూుజుజ% రాష్ట్ర అధ్యక్షులు %ూ ఎ దీ వీ% రత్నాకర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ప్రకటించాలని, ప్రమోషన్ లో అడేక్వెసి అనే పద%శీ% ఏజెన్సీ ప్రాంతంలో వర్తించదని, తక్షణమే తొలగించాలని, ట్రైబల్ అడ్వైజరి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి జీవో నెంబర్ 3 స్థానంలో మరియొక జీవోను విడుదల చేసి 100కు 100 శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే టీఎస్ టిటిఎఫ్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని అన్నారు. సమావేశంలో స్థానిక మండల అధ్యక్షులు కృష్ణ పాల్గొన్నారు.



## కస్తూరిబా కళాశాలను సందర్శించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

ప్రజా గొంతుక//హత్నూర జులై28//హత్నూర మండలకేంద్రంలో లోని కస్తూరిబా కళాశాలను సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సందర్శించారు. ఈ సందర్భంగా కస్తూరిబా పాఠశాలలో రికార్డులు,స్టాక్ రూం ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. హాస్టల్ పరిసరాలు తిరిగి చూసి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలనీ సిబ్బందిని ఆదేశించారు .అనంతరం విద్యార్థులతో కలిసి సహాపంక్తి భోజనం చేసి విద్యార్థుల సమస్యలు సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యాబోధన కంప్యూటర్ల వినియోగం గురించి విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థులు చదువులో వెనుకబడి ఉండడం గమనించిన కలెక్టర్ ఉపాధ్యాయుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆమె విద్యార్థులతో కలిసి బసచేశారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులు తనికి చేసి పరిసరాలను పరిశీలించి ఎంపీ డి ఓ కు తగిన సూచనలు చేశారు. ఆమె వెంట జిల్లా అధికారులు. మండల అధికారులు ఉన్నారు.



## మేయర్ కు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి జన్మదినం సందర్భంగా కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా కమిటీ తరఫున కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కమిటీ జిల్లా అధ్యక్షులు జక్కుల విజయకుమార్ ప్రధాన కార్యదర్శి బొట్ల స్వామిదాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్ ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్,సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలో పెద్ద ఎత్తున ఇందిరమ్మ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు లబ్ధిదారుడు కర్రే రవి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టగా ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం అన్ని గ్రామాలలో మొదలయ్యాయని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాలో మొదటి విడత డబ్బులు జమ కావడం జరుగుతుందని,ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి నిరుపేదకు ఇల్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కాంగ్రెస్ నాయకులు పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల జంపయ్య, వేణువందన కిష్టయ్య అల్వాల ఉప్పలయ్య ,కర్రే లక్ష్మయ్య, ఎద్దు పుల్లయ్య, గంధమల్లకిష్టయ్య ,మహేందర్, ఉపేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదల గుండెల్లో సంతోషం నింపుతున్న పల్లా...

### పేదలకు ఇండ్లు మంజూరు చేయించిన పల్లా....

### గోపాల్ నగర్ మాజీ సర్పంచ్ పర్వతం మధు ప్రసాద్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం నిరుపేదల కోసం ఎమ్మెల్యే కోటా కింద ప్రభుత్వంతో మాట్లాడి ఇండ్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అని గోపాల్ నగర్ మాజీ సర్పంచ్ పర్వతం మధు ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామంలో మంజూరైన లబ్ధిదారులు ఇల్లు నిర్మాణానికి ముగ్గు పోసి కొబ్బరికాయలు కొట్టి, భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పర్వతం మధు ప్రసాద్ మాట్లాడుతూ జనగామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న ఏకైక నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి అని అన్నారు. ఇల్లు రాక ఇబ్బంది పడుతున్న కొంతమంది నిరుపేదలకు ఎమ్మెల్యే కోటా కింద ఇండ్లు మంజూరు చేయించి పట్టాలు అందజేయడం జరిగిందని, జనగామ నియోజకవర్గం లో ప్రజలకు అండగా నిలిచి తన సొంత ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందిస్తున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో పేరబోయిన పరశురాములు, వద్ది మల్లయ్య, బొమ్మెన నర్సింలు, వద్ది వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రపు రమేష్, నర్సింలు, రవి, శ్రీకాంత్, ఎద్దు రమేష్, కర్ణాకర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు ... ఆహ్వానం




ప్రజాగొంతుక (పాపన్నపేట, న్యూస్28)టాస్ ఓపెన్ స్కూల్ ఇంటర్ ప్రవేశాలకు ఈ నెల 31 వరకు అవకాశం ఉందని ఓపెన్ స్కూల్ పాపన్నపేట కో ఆర్డినేటర్ రియాజ్ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. 2025-26 కు పది,ఇంటర్ లో ప్రవేశాలకు అడ్మిషన్ కోసం అపరాధ రుసుం లేకుండా గడువు లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

# గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ

## కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్రం ఏర్పడి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క గ్రామంలో కూడా నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయలేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టినందుకు గ్రామాలలో నేడు ఇందిరమ్మ ఇండ్ల పండుగ జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు లింగంపల్లి, పడమటి కేశవపూర్ గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం లో కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పాలిత పెన్నిధి అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అదే గత గవర్నమెంట్లో పేదవారికి పథకాలు అందక నిరుపేదలు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని, అందరికీ ఇండ్లు వస్తాయని తెలియజేశారు. జనగామ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకొని కంటికి రెప్పల కాపాడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, మల్లారెడ్డి ,మసూద్, వెంకట్ గౌడ్, ఆగయ్య గౌడ్, వెంకట్ రెడ్డి, భాస్కర్, మండల మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

